Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 101
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 01, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్ : కెటిఆర్



3లో..

# మహిళల సంరక్షణకు పెద్దపీట



- సఖి కేంద్రాలతో లీగల్‌లా ఎలా రక్షణ పొందాలో తెలుసుకోవచ్చు
- సఖి, భరోసా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట,సెప్టెంబర్30 : మహిళా సంరక్షణ కోసం సఖి, భరోసా కేంద్రాలతోపాటు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, బాల రక్ష భవన్ కేంద్రం కలిపి ఒకే చోట ఏర్పాటు చేశామని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భరోసా, సఖి కేంద్రాలను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, ఏడీజీ శిఖా గోయల్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడ బాధిత మహిళలకు వ్యక్తిగత గోప్యతతో పాటు కౌన్సిలింగ్, లీగల్ సపోర్టుతో కూడిన రక్షణ లభిస్తుందని మంత్రి చెప్పారు. ఇలాంటి రక్షణ వ్యవస్థ ఉందని అందరికీ తెలిసేలా చర్యలు చేపడతామన్నారు. సీఎస్ఆర్ ద్వారా 1.8 కోట్ల రూపాయలతో సఖి, భరోసా కేంద్రాలను నిర్మించిన గ్రావ్ పెట్రో కెమికల్ వారికి, లైబ్రరీని అందించిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ స్టూడెంట్ ఆకర్షణకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. సిద్దిపేటలో భరోసా, సఖి సెంటర్లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 2014లో ప్రారంభం చేసిన ఈ సెంటర్‌లు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మహిళా భద్రత కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ఏడీజీ శిఖా గోయల్ మాట్లాడుతూ.. రాష్ట్రం మొత్తం షీ టీమ్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. దేశం మొత్తంలో తెలంగాణలో మాత్రమే ప్రతి పోలీస్ స్టేషన్ మహిళా విభాగం కలిగి ఉన్నదని శిఖా గోయల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం చిన్నారులు, మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళల అక్రమ రవాణాను అరికడుతున్నామని చెప్పారు. మిగతా 2లో..

# కాంగ్రెస్ పెద్ద 420 పార్టీ



- చెప్పేవన్నీ అబద్ధాలే... నమ్మితే నట్టేట మునినట్టే
- ఖమ్మం పర్యటనలో మంత్రి కెటిఆర్

ఖమ్మం,సెప్టెంబర్30 : ఖమ్మం జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్నారు. జిల్లాలోని కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద ఆయిపామ్ ఫ్యాక్టరీకి మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాములు నాయక్, ఎంపీలు, నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన ఎన్టీఆర్ పార్క్, ఎస్బీఐటీ కళాశాల సమీపంలో మున్సిపల్ స్పోర్ట్స్ పార్క్, గోళ్లపాడు చానెల్‌పై నిర్మించిన పార్క్‌లు, వీడివోస్ కాలనీలో వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లను ప్రారంభించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద ఆయిల్‌పామ్ మిగతా 2లో..

# ఎమ్మార్వో ఇంట్లో ఏసీబీ సోదాలు

నల్గొండ,సెప్టెంబర్30 : నల్గొండ జిల్లామర్రిగూడ తహసీల్దార్ మహేందర్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే తెల్లవారుజాము నంచి అధికారులు.. హైదరాబాద్? హస్తీనాపురంలో ఉంటున్న మహేందర్?రెడ్డి నివాసంలో తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే భారీగా నగదు, బంగారు, ఇతర ఆస్తులను గుర్తించారు. ట్రంక్ పెట్టెలో భారీగా దాచి పెట్టిన నగదును ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆ ట్రంక్ పెట్టెను వెల్డర్ సాయంతో తెరిచారు. కౌంటింగ్ మిషన్ సాయంతో నగదు లెక్కించగా.. రూ.2 కోట్లుగా తేలింది. గతంలో కందుకూరులోనూ తహసీల్దార్?గా పని చేసిన మహేందర్ రెడ్డిపై.. అనిశాకు ఫిర్యాదులు రావడంతో దృష్టి పెట్టారు. ఆయన ఇంట్లో పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. మహేందర్?రెడ్డి ఇంటితో పాటు.. వారి కుటుంబ సభ్యులు, సమీప బంధువుల ఇళ్లల్లోనూ అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మహేందర్?రెడ్డి విధులు నిర్వహిస్తున్న మర్రిగూడ ఎమ్మార్వో కార్యాలయంలోనూ అధికారులు సోదాలు చేస్తున్నారు.

# తెలంగాణను అవమానించే మోడీ ఇక్కడకు రావద్దు

- సిఎం కెసిఆర్ కృషితోనే పాలమూరులో అభివృద్ధి పరుగులు
- రైతులు బాగుంటే ఓర్వలేని బిజెపి
- ప్రశాంతంగా ఉన్న పాలమూరు అల్లకల్లోలం చేస్తే : ఊరుకోం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్,సెప్టెంబర్30 : తెలంగాణ పుట్టుకను ప్రశ్నిస్తున్న వాళ్లు పాలమూరుకు వస్తున్నారని, తెలంగాణ అంటేనే విషం చిమ్మేవాళ్లు రాష్ట్రానికి వచ్చి ఏం చేస్తారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ప్రధాని మోదీ ఏ మొహం పెట్టుకుని పాలమూరుకు వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి సభలో మాట్లాడాలన్నారు. పాలమూరు జిల్లాకు ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పాలమూరుకు మోదీ ద్రోహం చేశారని మండిపడ్డారు. గతంలో ఇక్కడే మీటింగ్ పెట్టి జాతీయ హోదా హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు రైతులు బాగుపడుతుంటే ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా ప్రశాంతంగా మిగతా 2లో..

# మీరు ఏ దేశానికి భక్తులు?

- పాకిస్తాన్ కా. ఆఫ్ఘనిస్తాన్ కా..?
- దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలు
- బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీ కలిసి విధ్వంసం సృష్టించాలని కుట్ర
- ఎంఐఎం కార్యకర్తలు దాడిపై ఎంపీ బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్,సెప్టెంబర్30 : కరీంనగర్ లో తన పార్లమెంట్ ఆఫీస్, ఇంటి దగ్గర ఎంఐఎం కార్యకర్తలు దాడిని ఎంపీ బండి సంజయ్ ఖండించాడు. బీఆర్ఎస్, ఎంఐఎం బీజేపీ పార్టీని ఎదుర్కోలేక పోతుంది అంటూ మండిపడ్డాడు. బీజేపీ నాయకులు ప్రశ్నిస్తే పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు.. దాడి జరిగింది అని బీజేపీ వాళ్ళు ఫిర్యాదు చేస్తే బీజేపీ కార్యకర్తల పైనే పోలీసులు కేసులు పెడుతున్నారు.. ఎంఐఎం దేశ ద్రోహుల పార్టీ అంటూ ఆయన విమర్శిం చారు. తన ఇల్లు, కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. భాగ్యలక్ష్మీ గుడి వద్ద జనగణమన, వందే మాతరం పాడే దమ్ము బీఆర్ఎస్, ఎంఐఎం నేతలకు ఉందా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. నిజాం వారసులం కాదు అని బీఆర్ఎస్ నిరూపించుకోవాలి.. బీజేపీ దాడులకు భయపడదు.. మా సహనాన్ని పరీక్షించ వద్దు.. మమ్మల్ని రెచ్చ గొట్టొద్దు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తామే నిజమైన దేశభక్తులమని, తెలంగాణ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తాము చెప్పినట్లే మిగతా 2లో..

# ఆరు గ్యారెంటీలు ఆరిపోయే దీపాలు

- మొండిచేయికి ఓటేస్తే 3 గంటకల కరెంట్ గ్యారెంటీ
- సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి దిగడం ఖాయం
- కాంగ్రెస్‌ను నమ్మితే కుక్క తోకపట్టి గోదారి ఈదినట్టే
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఖమ్మం,సెప్టెంబర్30: కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఆ ఆరు గ్యారెంటీలు ఆరిపోయే దీపాలు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. మొండిచేయికి ఓటేస్తే 3 గంటకల కరెంట్ గ్యారెంటీ, సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి దిగడం ఖాయం, ఆకాశం నుంచి పాతాళం వరకు అన్ని కుంభకోణాలే. ఆ కుంభకోణాల కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని దోచుకోవడం ఖాయం అని కేటీఆర్ అన్నారు. రూ. 50 కోట్లకు పీసీసీ అధ్యక్ష పదవి కొన్నాడని కాంగ్రెస్ నాయకులే అంటున్నారు. కోట్ల రూపాయాలకు ఎమ్మెల్యే సీట్లు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. వీళ్లకు ఓటేస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటాడు. ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మరు. ఆగం కావొద్దు.. అభివృద్ధిలో భాగం కావాలి అని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ జనాన్ని చూస్తుంటే వీరయ్య గెలుపు ఖాయమనే పరిస్థితి కనబడుతుంది. సత్తుపల్లి చైతన్యవంతమైన ప్రాంతం. రాజకీయాల్లో పార్టీలు మారడం సహజం. నిన్నటి దాకా కేసీఆర్ దేవుడు అని పొగిడినవారే.. ఇవాళ దుర్మార్గుడు అని పేర్కొనడం ఎంత వరకు సబబు..? చైతన్యంతో ఆలోచించండి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ 2 వేల పెన్షన్ ఇస్తే.. డబుల్ ఇస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ ఇస్తే 48 గంటల కరెంట్ ఇస్తామని అంటున్నారు. గ్యారెంటీ గ్యారెంటీ అని ఊదరగొడుతూ కొత్త కొత్త డైలాగులు చెబుతున్నారు. 150 ఏండ్ల కింద పుట్టిన పార్టీ.. ఆ పార్టీ వారెంటీ ఎప్పుడో అయిపోయింది. చచ్చిన పీనుగలాంటి పార్టీ. ఆ పార్టీకే వారెంటీ లేదు.. మరి ఆ పార్టీ నాయకుల మాటలకు గ్యారెంటీ ఉందా? ఆలోచించండి. ఆ నాయకుల మాటలకు విలువలేదు. హైదరాబాద్‌లో కమాండ్, బెంగళూరులో న్యూకమాండ్, ఢిల్లీలో హైకమాండ్ ఉంది. ఒకటి మాట మిగతా 2లో..

# నిజామాబాద్‌లో డెంగ్యూ కలకలం

నెల రోజులుగా ఆసుపత్రుల్లో పెరిగిన రద్దీ



నిజామాబాద్,సెప్టెంబర్30 : వాతావరణంలో వస్తున్న మార్పులతో డెంగ్యూ జ్వరాలు డేంజర్ బెల్ మోగుతున్నాయి. డెంగ్యూతో పాటు వైరల్ జ్వరాలు కూడా పెరుగుతున్నాయి. గత నెల రోజులుగా ఆసుపత్రుల్లో ఇన్ పేషెంట్ల సంఖ్య పెరిగింది. మళ్లీ వర్షాలతో దోమలు పెరిగే అవకాశం ఉందని ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. నిజామాబాద్ జిల్లాను డెంగ్యూ భయపెడుతోంది. ఒక్కసారిగా కేసులు పెరిగిపోతున్నాయి. కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, మళ్లీ కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు పెరిగిపోతున్నాయి. అదనంగా, అపరిశుభ్ర వాతావరణం ఉండటం ముఖ్యంగా డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న వారి సంఖ్యను పెంచుతుంది. అదే సమయంలో ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఆసుపత్రిలో ఉంటూనే డెంగ్యూతో కోలుకుంటున్నాడు. డెంగ్యూ ముఖ్యంగా చిన్న పిల్లలను ప్రభావితం చేస్తుంది. నిజమాబాద్ జిల్లాలో డెంగ్యూ డేంజర్ బెల్స్ మోగిస్తుంది. ఒక్క సెప్టెంబర్ నెలలో 192 డెంగీ కేసుల నమోదు కావడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. మిగతా 3లో..

## ప్రజానాడి



# అధిష్ఠానం అపాయింట్‌మెంట్ కోసం నేతల పడిగాపులు

టీ కాంగ్రెస్ బీసీ నేతల్లో అసంతృప్తి

# స్వరాష్ట్రం వల్లే తండాలు, గ్రామాల అభివృద్ధి

## గిరిజనుల అభివృద్ధికి సిఎం కెసిఆర్ అనేక పథకాల అమలు : జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట,సెప్టెంబర్30 : స్వరాష్ట్రంలోనే తండాలు అభివృద్ధి చెందాయని, మారుమూల తండాలు సైతం ప్రగతిబాట పట్టాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ అనేక పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయం అన్నారు. తాజాగా సూర్యాపేట మున్సిపాలిటి పరిధి 5, 6 వార్డ్‌లలోని వస్త్రం తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 150 మంది నాయకులు, కార్యకర్తలు మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగిరి నగేష్, విజయ సక్రునాయక్ , శ్రీను నాయక్ ఆధ్వర్యంలో చేరికలు జరుగగా, ధనావత్ జోగ్యా నాయక్, టీకం, లాలు, హరియా, రెడ్డి కళ్యాణ్, రాము, శంకర్, ధరావత్ విజయ్, నాగేంద్రబాబు, నాగు, సైదా, పాండు, అచ్చమ్మ, పార్వతి, మాధవి, రంగమ్మ, కవితతో పాటు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లీలా లింగానాయక్, బాషా మియా, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

## ప్లాంట్ అనుమతుల జాప్యంపై మండిపాటు



సూర్యాపేట,సెప్టెంబర్30 : యాదాద్రి థర్మల్ అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌కు కేంద్ర అనుమతుల జాప్యంపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ ప్రతిపక్షాలకు కంటగింపుగా మారిందని మండిపడ్డారు. మోదీ రాష్ట్రానికి ఎప్పుడు వచ్చినా మొండి చేతులే చూపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలోనైనా మోదీ యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావాలనే ఆటంకాలు సృష్టించి అనుమతులు ఇవ్వడంలేదన్నారు. తొమ్మిది నెలల్లో టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ఇవ్వాలన్న ఎన్‌జీటీ ఆదేశాలను కేంద్రం బేఖాతర్ చేస్తుంది. ఎన్‌జీటీ ఆదేశాల ప్రకారం అనుమతులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్న అనుమతులు రావడం లేదని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. మోదీ జోక్యం చేసుకుని కేంద్ర మంత్రికి ఆదేశం ఇవ్వాలి. రాష్ట్రంలోకి అడుగు పెట్టే ముందే ఆదేశాలు ఇచ్చి రావాలని డిమాండ్ చేశారు. మాటల్లో దేశభక్తి చూపిస్తూ.. చేతల్లో మోదీ దేశ ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందుతున్న వారికి ప్రోత్సహం ఇవ్వకపోగా ఆటంకాలు కల్పిస్తున్నారు. రాష్ట్ర రైతాంగానికి గుండెకాయగా మారుతుందనే యాదాద్రి ప్లాంట్‌పై కుట్ర చేస్తున్నారు. పూర్తయిన ప్లాంట్‌ని ప్రజలకు అందుబాటులోకి రాకుండా ద్రోహం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు జరుగుతున్న కుట్రలను అర్థం చేసుకోవాలని మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు.

# తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్ : కెటిఆర్

## ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టం



ఖమ్మం,సెప్టెంబర్30 : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఎన్టీఆర్ ఆరాధ్య దైవమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఖమ్మంలోని లకారం ట్యాంక్‌బండ్‌పై రూ. 1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్కు సహా విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి కేటీఆర్ ఆవిష్క రించారు.అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఎంతో ఆప్తుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు. ఎవరు ఎన్ని రకాల చరిత్రలు రాసినా.. కొన్ని చెరిగిపోని సత్యాలు ఉంటాయి. అందులో భారతదేశంలో తెలుగు వారున్నారని ఎలుగెత్తి, చాటిచెప్పింది నందమూరి తారకరామరావు మాత్రమే. ఈ విషయంలో ఎవరికీ రెండో అభిప్రాయం, ఆలోచన అవసరం లేదు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయ కుడు ఎన్టీఆర్. రాముడు ఎలా ఉంటాడో తెలియదు.. కృష్ణుడు ఎలా ఉంటాడో తెలియదు.. మాకు రాముడైనా, కృష్ణుడైనా ఆయనే. భారతదేశంలో తెలుగు వారంటూ ఉన్నారని గుర్తిం చేలా చేసింది ఎన్టీఆరే. చరిత్రలో మహనీయుల స్థానం ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటుంది. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టమన్నారు. తనకు తారక రామారావు పేరు ఉండటం చాలా సంతోషంగా ఉంది. తారక రామారావు పేరులోనే పవర్ ఉందన్నారు. ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని దేశ వ్యాప్తంగా చాటి చెప్పారు. దక్షిణ భారతదేశంలో అన్న ఎన్టీఆర్ సహా ఇప్పటి వరకూ హ్యాట్రిక్ ఎవరూ కొట్టలేదు. అది సీఎం కేసీఆర్‌కు త్వరలో సాధ్యమవుతుందని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# కలకలంగా మారిన బాలుడి కిడ్నాప్

హైదరాబాద్,సెప్టెంబర్30 : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బాలుడి కిడ్నాప్ కలకలం సృష్టిస్తున్నది. ప్లాట్‌ఫామ్‌పై ఒంటరిగా ఉన్న ఐదేండ్ల బాలుడిని ఇద్దరు దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. ఇందులో భాగంగా సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు బాలుడిని ఎత్తుకెళ్తున్నట్లు అందులో తేలింది. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపురం గ్రామానికి చెందిన మంగళి దుర్గేశ్ తన ఐదేండ్ల కుమారుడిని వెంటపెట్టుకుని తిరుపతికి వెళ్లాడు. ఈ నెల 28న తిరిగి ప్రయాణమయ్యాడు. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. రైలు దిగిన తర్వాత ఒకటో నంబర్ ప్లాట్ ఫాంపై బ్యాగుతోపాటు తన కుమారుడిని వదిలిపెట్టి వాష్‌రూంకు వెళ్లాడు. తిరిగొచ్చి చేసేసరికి తన కొడుకు కనిపించలేదు. స్టేషన్ మొత్తం వెతికినా ఆచూకీ లభించకపోవడంతో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. అందులో బాలుడ్ని ఎవరో గుర్తుతెలియని దంపతులు తీసుకెళ్లినట్లు కనిపించింది. దీనిపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం బాలుడిని ఎత్తుకెళ్లిన దృష్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కాగా, దుర్గేష్, అతని కుమారుడి కదలికలను గమనించిన వ్యక్తులే కిడ్నాప్ చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బాలుడి కిడ్నాప్ వెనుక మరాఠా బెగ్గింగ్ మాఫియా హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బృందాలుగా ఏర్పడిన పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# నైరుతీ రుతుపవనాలు తిరోగమన బాట

న్యూఢిల్లీ,సెప్టెంబర్30 : నైరుతీ రుతుపవనాలు తిరోగమన బాట పట్టినట్లు భారతీయ వాతావరణ శాఖ తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీ నుంచి రుతుపవనాల తగ్గుముఖంపట్టాయని ఐఎండీ వెల్లడించింది. అయితే ఈ వర్షాకాల సీజన్‌లో .. ఢిల్లీలో సాధారణం కన్నా ఎక్కువ స్థాయిలోనే వర్షాలు పడినట్లు ఐఎండీ పేర్కొన్నది. ఢిల్లీలో ఉన్న వెదర్ స్టేషన్.. సఫ్దార్‌జంగ్ అబ్జర్వేటరీ ప్రకారం .. ఈసారి వర్షాకాలంలో 660.8 వర్షం నమోదు అయ్యింది. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబర్ సీజన్‌లో 653.6 ఎంఎం ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఐఎండీ ప్రకారం.. ప్రతి ఏడాది జూన్ 27వ తేదీ నుంచి ఢిల్లీలో వర్షాకాలం మొదలవుతంది. ఇక సెప్టెంబర్ 25వ తేదీ నుంచి రుతుపవనాలు వెళ్లిపోతాయి. అయితే ఈ ఏడాది జూన్ 25వ తేదీ నుంచే నగరంలో వర్షాలు పడినట్లు ఢిల్లీ వెదర్ శాఖ తెలిపింది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, వెస్ట్ యూపీ, వెస్ట్ మధ్యప్రదేశ్, ఈస్ట్ రాజస్థాన్, వెస్ట్ రాజస్థాన్ నుంచి కూడా రుతుపవనాలు తిరుగుబాట పట్టాయని ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది. మరికొన్ని రోజుల్లో రాజస్థాన్, గుజరాత్ నుంచి రుతుపవనాలు వెళ్లిపోనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

# రీల్స్ కొత్త సమస్యలు

## లైక్, షేర్ చేయాలని విద్యార్థులపై ఒత్తిడి

### కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



న్యూఢిల్లీ,సెప్టెంబర్30 : అందరి చేతుల్లోనూ స్మార్ట్ ఫోన్లు ఉంటున్నాయి. ఈ క్రమంలో చాలా మంది 'రీల్స్' చేస్తూ గుర్తింపు కోసం తాపత్రయపడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఇలా వీడియోలు పోస్టు చేస్తూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌గా గుర్తింపు పొంది రాత్రికి రాత్రే స్టార్‌డమ్ సంపాదించుకుంటున్నారు. అయితే, కొన్ని కొన్ని సార్లు వారు చేసే రీల్స్, వీడియోస్ వారికి సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొందరు టీచర్లకు కూడా ఇదే పరిస్థితి తలెత్తింది. సాధారణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు చదువుకోమని ఒత్తిడి తీసుకురావడం మనం చూస్తుంటాం. అయితే ఇక్కడ ఉపాధ్యాయులు మాత్రం వారి సోషల్ మీడియా అకౌంట్స్‌లోని రీల్స్‌కు లైక్స్, షేర్ చేయాలంటూ బలవంతం చేస్తున్నారు. అమ్రోహా జిల్లాలోని కొందరు టీచర్లు పాఠశాల (రాఇఫ్టసీనీశ్రీ)లోనే రీల్స్ రూపొందిస్తున్నారు. వాటిని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్టు చేసి.. ఆ పోస్టులకు లైక్స్, షేర్ చేయాలంటూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. అంతేకాదు వారి ఖాతాలను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలంటూ బలవంతం చేస్తున్నారు. పాఠశాలకు వచ్చింది మొదలు విద్యార్థులకు చదువు చెప్పటం పక్కన పెట్టి.. కెమెరా పట్టి రీల్స్ చేయడంకోసమే తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఓ టీచర్ రీల్స్ చేస్తుంటే మరో టీచర్ దానిని కెమెరాతో షూట్ చేస్తున్నారు. వాటిని ఇన్‌స్టా అకౌంట్స్‌లో పోస్టు చేసి.. లైక్స్, షేర్స్ చేయాలంటూ పాఠశాలలోని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'రవిపూజా' అనే ఖాతాలో రీల్స్ పోస్టు చేస్తున్న టీచర్ స్కూల్‌లోనే వాటిని చిత్రీకరిస్తున్నట్టు విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు టీచర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పాఠశాలలో రీల్స్ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. స్కూల్లో రీల్స్ రికార్డ్ చేస్తున్న టీచర్లను అంబికా గోయల్, పూనమ్ సింగ్, నీతూ కశ్యప్‌గా గుర్తించారు. అయితే, విద్యార్థులు చేస్తున్న ఆరోపణలను సదరు టీచర్లు ఖండించారు. చదువుల్లో భాగంగానే పిల్లలు నేర్చుకుంటారని కొన్నిసార్లు మాత్రం వీడియోలు చేసినట్టు చెప్తుండటం గమనార్హం.

# నేతన్నలకు గౌరవం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



హైదరాబాద్,సెప్టెంబర్30 : నేతన్నలకు ఉపాధి కల్పించి, గౌరవంగా బతికేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పద్మశాలి కల్యాణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో స్వరాష్ట్రం సాధించి.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులవృత్తులకు గౌరవం దక్కిందన్నారు. సమూక్య రాష్ట్రంలో పాలకులు కులవృత్తులకు ఏమైనా న్యాయం చేశారా? అని ప్రశ్నించారు. అలాగే పద్మశాలి కుటుంబాల ఉపాధి కోసం బతుకమ్మ చీరలను నేసే బాధ్యత కల్పించారన్నారు. మన ప్రాంతంలో వలస జీవులుగా మారుతున్న నేతన్నలను తిరిగి రాష్ట్రానికి రప్పిస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, కొడకండ్లలో వచ్చే నెల అక్టోబర్ 6న మినీ టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. పద్మశాలీ బిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు చేసిన ఉద్యమాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. అలాగే పద్మశాలి ముద్దు బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీతో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే భాగ్యం తనకు లభించిందన్నారు. ఆయన సలహాలు, సూచనలు ఉద్యమంలో చాలా ఉపయోగపడ్డాయని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలి.. చివరి వరకు పోరాటం చేశారన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమం బాపూజీ జల దృశ్యం నుంచే మొదలైందని చెప్పారు. పద్మశాలి నేతలు నల్ల నరసింహులు, కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికి ఆదర్శమని మంత్రి అన్నారు. త్వరలో నల్ల నరసింహులు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను పాలకుర్తిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పద్మశాలీలు చాలా గౌరవంగా బతికే వారని, ప్రాణం పోయినా కూడా ఇచ్చిన మాట మీద నిలబడు నిలబడతారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత కూడా తనదేనని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. పద్మశాలీ నేతన్నలకు పెన్షన్ అందిస్తున్నామని, ఇప్పుడు నిర్మిస్తున్న కల్యాణ మండపానికి రూ.40 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ప్రస్తుతం 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని ప్రజల ముంగిట్లోకి తీసుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పద్మశాలి సంఘం నేతలు, మండల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# ఎంఎస్సీ నర్సింగ్, ఎంపీటీ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,సెప్టెంబర్30 : ఎంఎస్సీ నర్సింగ్, ఎంపీటీ కన్వీనర్ కోటా సీట్లకు భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వ విద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబర్ ఒకటి ఉదయం 8 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులు పరిశీలించి.. అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

# దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగల కమలాకర్



హైదరాబాద్,సెప్టెంబర్30 : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగల కమలాకర్ అన్నారు. అంబేద్కర్ స్టేడియంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్, అలీం కో సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.42వేల విలువైన ఒక్కో సైకిల్‌ను 30 మంది దివ్యాంగులకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వికలాంగులకు రూ.4వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ బీ గోపి, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# రౌడీయిజం చేస్తానంటే సహించేది లేదు



## వారిని ఎక్కడ ఉంచాలో తనకు బాగా తెలుసు

### విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట,సెప్టెంబర్30 : సూర్యాపేటలో రౌడీయిజం చేస్తామంటూ సహించేది లేదని, వారిని ఎక్కడ ఉంచాలో తనకు బాగా తెలుసునని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికలు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన గృహలక్ష్మి లబ్ధిదారులదారుల మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇక్కడ కొందరు రౌడీ రాజ్యం తీసుకు రావాలని, రౌడీయిజం చెలాయించాలని చూస్తున్నారని, అలాంటి వారిని తాను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించామన్నారు. అందులో భాగంగా విశాలమైన రోడ్లను, సుశాలమైన నూతన కూరగాయల మార్కెట్, సూర్యాపేటకు తలమానికంగా మారిన మెడికల్ కళాశాల, అన్ని కార్యాలయాల సమూహంగా ఉన్న కలెక్టర్ కలెక్టరేట్ నూతన భవనం, ఎస్పీ నూతన కార్యాలయం, మినీ ట్యాంక్ బండ్‌ని నిర్మించు కున్నట్లు చెప్పారు. అన్ని కులాలు తమవృత్తిలో సాఫీగా సాగిపోయేం దుకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. దళితులను తన జీవన సరళిని మార్చుకునేలా దళితబంధు ఇచ్చామన్నారు. ఇక మిగిలింది గృహ నిర్మాణం ఒకటే అయినందున.. గృహలక్ష్మి పేరుతో ప్రజలకు మంజూరీ పత్రాలను అందజేస్తున్నామ న్నారు. నియోజక వర్గంలో సుమారు 6వేల నుంచి 7వేల మంది లబ్ధిదారులుంటారని సర్వేలో వెల్లడైనట్లు తేలిందన్నారు. ప్రస్తుతం మొదటి విడతగా 3వేల ఇళ్లను మంజూరు చేసే దిశగా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. అయినప్పటికీ ఇండ్లురాని వారు ఎలాంటి కలత చెందాల్సిన పనిలేదన్నారు. నిజమైన అర్హులకు గృహలక్ష్మి పథకం తప్పక అందుతుందన్నారు. ఈ పథకం ఒక్క రోజుతో పోయేది కాదని, ఇది నిరంత ప్రక్రియగా పేర్కొన్నారు. ఏ సమస్యను ఒకేసారి పరిష్కరించుకోలేమని, క్రమక్రమంగా వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా పొరపాట్లు జరిగితే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నాయకులు, అధికారులు వద్ద తప్పు జరిగినట్లు తెలితే తాను సహించబోనని ప్రజలకు తేల్చి చెప్పారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌కు అనుమతివ్వని కేంద్రం

### ఉచిత విద్యుత్ ప్రతిపక్షాలకు కంటగింపుగా మారింది

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

యాదాద్రి థర్మల్ అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌కు కేంద్ర అనుమతుల జాప్యంపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ ప్రతిపక్షాలకు కంటగింపుగా మారిందని మండిపడ్డారు. మోదీ రాష్ట్రానికి ఎప్పుడు వచ్చినా మొండి చేతులే చూపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలోనైనా మోదీ యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావాలనేఆటంకాలు సృష్టించి అనుమతులు ఇవ్వడంలేదన్నారు. తొమ్మిది నెలల్లో టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ఇవ్వాలన్న ఎన్‌జీటీ ఆదేశాలను కేంద్రం బేఖాతర్ చేస్తుంది. ఎన్‌జీటీ ఆదేశాల ప్రకారం అనుమతులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్న అనుమతులు రావడం లేదని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. మోదీ జోక్యం చేసుకుని కేంద్ర మంత్రికి ఆదేశం ఇవ్వాలి. రాష్ట్రంలోకి అడుగు పెట్టే ముందే ఆదేశాలు ఇచ్చి రావాలని డిమాండ్ చేశారు. మాటల్లో దేశభక్తి చూపిస్తూ.. చేతల్లో మోదీ దేశ ద్రోహం చేస్తున్నారని మండి పడ్డారు. అభివృద్ధి చెందుతున్న వారికి ప్రోత్సహం ఇవ్వకపోగా ఆటం కాలు కల్పి స్తున్నారు. రాష్ట్ర రైతాంగానికి గుండెకాయగా మారుతుందనే యాదాద్రి ప్లాంట్‌పై కుట్ర చేస్తున్నారు. పూర్తయిన ప్లాంట్‌ని ప్రజలకు అందుబాటులోకి రాకుండా ద్రోహం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు జరు గుతున్న కుట్రలను అర్థం చేసుకోవాలని మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు.

# ఆరు గ్యారెంటీలు ఆరిపోయే దీపాలు

(మొదటిపేజీ తరువాయి)

ఒకరు వినరు. హామీలకు పొంతన ఉండదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ, మహాసముద్రం లాంటి పార్టీని చెబుతారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు, ఆసరా పెన్షన్లు అమలు చేస్తున్నారా? ఎందుకు తెలంగాణ మీద ప్రేమ పొంగిపొర్లుతోంది. 200 పెన్షన్లు ఇచ్చినోడు.. ఇప్పుడు 4 వేలు ఇస్తామంటే నమ్ముదామా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 150 ఏండ్ల ముసలి నక్క కాంగ్రెస్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌ను నమ్మితే కుక్క తోకపట్టి గోదారి ఈదినట్టే. ఆలోచించండి ఒక్కసారి. ఆగం కావొద్దు. ఎన్నికలు అనగానే నాయకులు వస్తారు. కండువాలు మారుతాయి. ఊదరగొట్టే ఉపన్యాసాలు చేస్తారు. ఆరు దశాబ్దాలు పట్టించుకోనోళ్లు.. ఆరు గ్యారెంటీలు అంటే నమ్ముదామా? ప్రభుత్వంలో ఉన్నప్పుడు, కరెంట్, సాగు, తాగునీరు ఇవ్వరు. 75 ఏండ్ల స్వాతంత్ర్య అనంతరం, ఏ ప్రధాని, ఏ సీఎం చేయని విధంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేస్తున్నారు. 75 లక్షల ఖాతాల్లో రూ. 73 వేల కోట్లు జమ చేశారు సీఎం. రూ. 43 వేల కోట్లతో ఇంటింటికి నల్లా నీళ్లు అందిస్తున్నారు కేసీఆర్. మీరు అభివృద్ధి చేసి ఉంటే మాకు ఎందుకు అధికారం ఇస్తారు. రెండు టర్మ్‌ల్లో చాలా పనులు చేశాం. కాంగ్రెస్ చేయని పనులను కేసీఆర్ చేసి చూపించారు. ఇల్లు కట్టించి, పెళ్లి చేస్తున్నారు కేసీఆర్. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేసి, పేదింటి ఆడబిడ్డలకు మేనమామగా మారారు. నేను రానో బిడ్డ సర్కార్ దవఖానాకు అని ప్రభుత్వ ఆస్పత్రులపై కవులు పాటలు రాశారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని కుటుంబం లేనే లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు పెరిగాయి. మాతా శిశు మరణాలు తగ్గాయి. కేసీఆర్ కిట్ అమలు చేస్తున్నాం. ఇవన్నీ మన కళ్లెదుట కనబడటం లేదా..? అని కేటీఆర్ నిలదీశారు. నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ ఇవ్వబోతున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం ఇది. చైతన్యవంతమైన రైతులు ఉన్నారు. సీతారామ ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది. మిగతా 10 శాతం త్వరలోనే పూర్తి కానుంది. రాబోయే సంవత్సర కాలంలో 2 లక్షల ఎకరాలకు సాగునీళ్లు రాబోతున్నాయి.

మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. కచ్చితంగా గోదావరి జలాలు తీసుకొచ్చి ఏడున్నర లక్షలకు నీళ్లు ఇవ్వబోతున్నాం. రైతుబంధులెవరో.. రాబంధులెవరో ఆలోచించండి.సీతారామం పూర్తయితే మూడు పంటలకు నీళ్లు తప్పకుండా వస్తాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళితకుటుంబానికి దళితబంధు అమలు చేస్తాం.

మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలో కూడా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తాం. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ గుర్తు చేశారు.

# స్కామ్‌ల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా కాంగ్రెస్

## రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారు

## కాంగ్రెస్ పై మంత్రి కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్, సెప్టెంబర్30 : తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే కాంగ్రెస్ పై కేటీఆర్ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. కర్ణాటకలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపిందని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఎన్నికలకు నిధులు సమీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బెంగళూరు బిల్డర్లపై పన్నులు వేస్తోందని విమర్శించారు. రాజకీయ ఎన్నికల పన్ను చదరపు అడుగుకు రూ.500 చొప్పున ప్రారంభమైందని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ట్విట్టర్ ఆరోపించింది. అంతేకాకుండా గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్.. స్కామ్‌ల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కర్నాటక నిధులు తీసుకొచ్చి ఎన్ని ఖర్చు చేసినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలపై ట్విట్ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అర్ధ శతాబ్దపు పాలనంతా మోసం.. వంచన.. ద్రోహం.. దోఖాలమయం అని మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా మండిపడ్డారు. ఇది..మీ కపట కథలు..కంత్రీ గోత్రాలు బాగా తెలిసిన తెలివైన తెలంగాణ గడ్డ..! అన్నారు. కల్లబొల్లి గ్యారెంటీలు చెల్లవ్ ఇక్కడ..! అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబందుల రాజ్యమొస్తే రైతుబంధు రద్దవడం గ్యారెంటీ..! అన్నారు. కాలకేయుల కాలం వస్తే.. కరెంట్ కోతలు..కటిక చీకట్లు గ్యారెంటీ..! అని నిప్పులు చెరిగారు. మూడు రంగుల ఊసరవెల్లిని నమ్మితే మూడు గంటల కరెంటే గతి అంటూ మండిపడ్డారు. ఉచిత విద్యుత్ ఊడగొట్టడం గ్యారెంటీ..! అన్నారు. దగాకోరుల పాలనొస్తే.. ధరణి రక్షణ ఎగిరిపోవడం గ్యారెంటీ..! తెలిపారు. బకాసురులు గద్దెనెక్కితే రైతుబీమా..ధీమా గల్లంతవ్వడం గ్యారెంటీ..! అంటూ ట్వీట్ వైరల్ అయ్యింది.

# ఎల్‌ఓసీ వెంబడి చొరబాటు యత్నం

## ఇద్దరు ఉగ్రవాదుల్ని హతమార్చిన జవాన్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్30 : జమ్మూకాశ్మీర్ ప్రాంతంలో అలజడి సృష్టించేందుకు ఉగ్రసంస్థలు, పాకిస్తాన్ కుట్రలు చేస్తూనే ఉన్నాయి. పీఓకే నుంచి జమ్మూకాశ్మీర్ లోకి ఉగ్రవాదుల చొరబాట్లను ప్రోత్సహిస్తున్నాయి. ఎల్‌ఓసీ వెంబడి పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాద లాంచ్ ప్యాడ్స్ నుంచి ఉగ్రవాదుల్ని ఇండియాలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే టెర్రిస్టుల ప్రయత్నాలను ఎప్పటికప్పుడు భారత సైన్యం తిప్పికొడుతోంది. తాజాగా పీఓకే నుంచి జమ్మూ కాశ్మీర్ లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదుల్ని ఇండియన్ ఆర్మీ హతమార్చింది. ఉత్తర కాశ్మీర్ లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్ ప్రాంతంలో ఎల్‌ఓసీ వెంబడి ఈ ఆపరేషన్ జరిగింది. మరోవైపు ఈ రోజు తెల్లవారుజామున పుల్వామా జిల్లాలోన గుల్షన్‌పోరా త్రాల్ లోని గుజార్ బస్తీ ప్రాంతంలో రెండు ఉగ్రవాద స్థావరాలను భద్రతా బలగాలు ఛేదించాయి.జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఆర్మీ నాగ్‌బాల్ ఫారెస్ట్, గుల్షన్ పోరాత్రాల్ లోని అటవీ ప్రాంతంలో నిర్దిష్టం సమాచారంతో సోదాలు చేయగా ఉగ్రవాదుల స్థావరాలు బయటపడ్డాయని పోలీసులు తెలిపారు. ఇప్పుడిప్పుడే కాశ్మీర్ ప్రాంతంలో సాధారణ పరిస్థితులు నెలకొనడంతో పాటు అభివృద్ధి జరుగుతోంది. దీన్ని అడ్డుకునేందకు పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాదులు, ఆ దేశ గూఢాచర సంస్థ ఐఎస్ఐ కుట్రలు పన్నుతోంది.

# గణపతి శోభా యాత్రలో యాసిడ్ దాడి



మోతిహారి, సెప్టెంబర్30 : బీహార్ రాష్ట్రంలోని మోతిహారి జిల్లాకు చెందిన మధుబన్ కంటోన్మెంట్ చౌక్ సమీపంలో శుక్రవారం సాయంత్రం గణపతి శోభ యాత్ర సందర్భంగా దుండగులు యాసిడ్ విసిరారు. ఈ దాడిలో ముగ్గురు గాయపడినట్లు వెలుగులోకి వచ్చింది. ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహం చెందిన ప్రజలు మధుబన్ కంటోన్మెంట్ చౌక్ సమీపంలోని ప్రధాన రహదారిపై ఊరేగింపును నిలిపివేసి, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న మోతిహారి సదర్ అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ రాజ్, సిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వమోహన్ చౌదరి, ఛటౌని పోలీస్ స్టేషన్ హెడ్ కంచన్ భాస్కర్, ముఫాసిల్ పోలీస్ స్టేషన్ హెడ్ అవ్నీష్ కుమార్ సహా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. పోలీసు రక్షణలో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ఆగ్రహించిన ప్రజలు శాంతించారు. దాడిలో గాయపడిన వ్యక్తుల గురించి సమాచారం అందలేదని పోలీసు సూపరింటెండెంట్ కంతేష్ కుమార్ మిశ్రా తెలిపారు. దాడి చేసిన వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. గణేష్ చతుర్థి పూజల అనంతరం గణేష్ విగ్రహ నిమజ్జనం జరుగుతోంది. దేవీచౌక్‌లో బయలుదేరిన విగ్రహ నిమజ్జన ఊరేగింపు మీనాబజార్ ప్రధాన రహదారిలోని మధుబన్ కంటోన్‌మెంట్ చౌక్‌కు చేరుకుంది. కొందరు దుండగులు యాసిడ్ విసిరినట్లు పుకారు పుట్టించారు. అయితే సాయంత్రం వరకు యాసిడ్ కారణంగా ఎవరూ గాయపడలేదు.యాసిడ్ లాంటి ద్రవం రోడ్డుపై చిందినట్లు గుర్తించామని మోతీహారి ఎస్పీ తెలిపారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు వెతుకుతున్నారు. విషయం సద్దుమణిగింది. సమీపంలో అమర్చిన సీసీటీవీ వీడియో ఫుటేజీల ఆధారంగా పుకారు పుట్టించిన వారికోసం వెతుకుతున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని మోతీహారి సదర్ ఎస్‌డిపిఓ రాజ్ తెలిపారు.

# 'ఉగ్రవాదంపై ఉదాసీన వైఖరా?

## నిజ్జర్ హత్యపై కచ్చితమైన ఆధారాలేవి?..

## కెనడా ఉ భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చురకలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్30 : ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్?దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్, కెనడాలు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఆరోపణలకు కచ్చితమైన ఆధారాలను కెనడా అందించలేదని చెప్పారు. ఆ దేశం.. ఉగ్రవాదంపై ఉదాసీనంగా ఉంటోందని విమర్శించారు. ఉగ్రవాదంపై ఉదాసీనంగా ఉంటున్న వైఖరే ప్రస్తుతం ప్రధాన సమస్య అని జైశంకర్ చురకలు అంటించారు. ముందుగా దాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశాల కోసం జైశంకర్.. అమెరికాకు వెళ్లారు. భారత విలేకరులతో తాజాగా వాషింగ్టన్?లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్- కెనడా మధ్య దౌత్యపరంగా నెలకొన్న సమస్యల పై ఆయన మాట్లాడారు. నిజ్జర్ హత్యపై నిర్దిష్టమైన సమాచారం ఇవ్వాలని కెనడాకు హితవు పలికారు జైశంకర్. ఈ అంశంపై ఇరుదేశాలు కలిసి చర్చించాలని, తద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. "నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందన్నది కెనడా ఆరోపణ. ఇందుకు సంబంధించి కెనడా దగ్గర కచ్చితమైన సమాచారం ఉంటే.. దాన్ని పరిశీలించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. భారత్ తలుపులు మూసుకొని కూర్చోలేదు. కానీ, కెనడా ఆ వివరాలు ఇవ్వాలి కదా." అని జైశంకర్ పేర్కొన్నారు. కెనడాలో భారత దౌత్య కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. చంపేస్తామని బెదిరింపులు సైతం వస్తున్నాయని అన్నారు. దీన్ని సాధారణ పరిస్థితిగా ఎలా పరిగణిస్తామని ప్రశ్నించారు. మరో దేశానికి అచ్చం ఇలాంటి పరిస్థితులు ఎదురైతే వారు ఎలా స్పందిస్తారని నిలదీశారు. వాక్ స్వేచ్ఛ పేరుతో దౌత్యవేత్తలపై బెదిరింపులు ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. భావప్రకటనా స్వేచ్ఛ గురించి భారత్?కు ఇతరులు హితబోధ చేయాల్సిన అవసరం లేదని కుండబద్ధలు కొట్టారు. స్వేచ్ఛ పేరుతో హింసకు పాల్పడటం అంటే.. దాన్ని దుర్వినియోగం చేసినట్లేనని జైశంకర్ గట్టిగా చెప్పారు.

# మిలాద్-ఉన్-నబీ ఊరేగింపుకు భారీ భద్రత




హైదరాబాద్, సెప్టెంబర్30 : గణేష్ నిమజ్జనోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులు మరో టాస్క్‌కు సిద్ధమయ్యారు.అక్టోబర్ 1న మిలాద్-ఉన్-నబీ జులూస్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్.. సెక్టార్ ఎస్‌ఐలు, అలాగే పైస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జులూస్ సజావుగా సాగేందుకు భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు ఎలా చేయాలో నిశితంగా అంచనా వేశారు. అలాగే గణేష్ శోభ యాత్ర, విగ్రహ నిమజ్జనాన్ని శాంతియుతంగా విజయవంతంగా ముగించడంలో నగర పోలీసు శ్రేణులందరు అంకితభావాన్ని ప్రదర్శించినందుకు ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్.. రేపు జరగబోయే మిలాద్ ఉన్ నబీ జులూస్?కు సంబంధించి సీనియర్ అధికారులకు ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరించే ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తూ ఎక్కువ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా బైక్‌లపై ప్రయాణించే యువకులను గుర్తించిన ట్రాఫిక్ అధికారులు రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రహదారి భద్రతను పెంపొందించడానికి ఉద్దేశించిన సమర్థవంతమైన చర్యలను అమలు చేయాలని సూచనలు చేశారు. ఊరేగింపు మార్గాలు స్పష్టంగా ఉండేలా, ముందుగా నిర్ణయించిన రూట్లో నుంచే ఊరేగింపు ఉండేలా చూడటానికి ఈవెంట్ నిర్వాహకులతో అధికారులను సమన్వయం చేశారు. నగర పోలీసు పరిధిలో పలువురు కొత్త ఎస్‌హెచ్‌ఓలు, డీసీపీలు ఉన్నందున జులూస్ నిర్వహించే విధానం, మీలాద్ ఉత్సవాల చారిత్రక ప్రాధాన్యత, సంబంధిత సమావేశాలు, కార్యక్రమాలు, పాల్గొనే ప్రాథమిక సంస్థలపై సమగ్ర సమాచారం అందించాలని సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్యను సీపీ ఆనంద్ ఆదేశించారు. కాన్ఫరెన్స్ సందర్భంగా, అన్ని జోనల్ డీసీపీలు తమ తమ అధికార పరిధిలో షెడ్యూల్ చేయబడిన ఊరేగింపుల సంఖ్య, తీసుకుంటున్న చర్యల వివరాలను అందించారు. కమిషనరేట్ పరిధిలోని ఊరేగింపులను మినహాయించి, పాక్షికంగా నగర పరిమితుల్లోకి ప్రవేశించవచ్చు, దక్షిణ, సౌత్ ఈస్ట్ మరియు సౌత్ వెస్ట్ గరిష్ఠంగా ఉండే 7 జోన్‌లలో ఎక్కువ సంఖ్యలో ఊరేగింపులు జరగనున్నాయి.ప్రధాన ఊరేగింపు గుల్జార్ హౌస్, పతేర్‌గట్టి, మదీనా క్రాస్ రోడ్, చట్టా బజార్, పురాణి హవేలీ, మండి మీరాలం, మండి మీరాలం రోడ్, ఎట్టెబార్ చౌక్, కోట్ల అలీజా వద్ద మొదలై మొఘల్‌పురా వద్ద ముగుస్తుంది. మరోపక్క మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఓల్డ్ సిటీలోని వీధులన్నీ విద్యుద్దీపాలతో వెలిగిపోతున్నాయి. ఊరేగింపు కోసం అదనంగా ప్లటూన్ దళాలను మోహరించారు. ఎవరైనా హద్దులు దాటి ప్రవర్తిస్తే వెంటనే వారిని అదుపులోకి తీసుకొని శాంతి వాతావరణంలో ఊరేగింపు కొనసాగే విధంగా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

# అధిష్ఠానం అపాయింట్‌మెంట్ కోసం నేతల పడిగాపులు

## టీ కాంగ్రెస్ బీసీ నేతల్లో అసంతృప్తి



న్యూఢిల్లీ, సెప్టెంబర్30 : ఈ ఏడాది చివర్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే 115 మంది పార్టీ అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను వెతికే పనిలో పడ్డాయి. త్వరలోనే తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటిస్తాయని చెప్పాయి. ఈ నేపథ్యంలో టీ కాంగ్రెస్ బీసీ నేతల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది.119 ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో తమ వాటా లెక్కంతో తేల్చాలని కాంగ్రెస్ బీసీ నేతలు పట్టుబట్టడం చర్చనీయాంగా మారింది. హైదరాబాద్లో పలు దఫాలుగా సమావేశమైన బీసీ నేతలు 54 శాతం ఓటర్లు తమ బీసీలే ఉన్నారని.. కనీసం 45 నుంచి 48 సీట్లు తమకు కేటాయించాలని వాళ్లు డిమాండ్ చేశారు. అయితే అంతకుముందే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీసీలకు 34 సీట్లు తప్పకుండా కేటాయిస్తామని బహిరంగంగానే ప్రకటన చేశారు. కానీ సర్వేలంటూ, గెలుపు గుర్రాలంటూ, ఇతరత్రా కారణాలు చూపుతూ తమకు కనీసం 34 సీట్లైనా ఇచ్చే వాతావరణం కనిపించకపోవడంతో బీసీ నేతలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక లెక్క తేలాలంటే హైదరాబాద్‌లో కుదరదని ఢిల్లీకి మాకాం షిఫ్ట్ చేయాలని నిర్ణయించుకున్నారు బీసీ నేతలు. పొన్నాల, వి.హనుమంతరావు, పొన్నం ప్రభాకర్, ఇతర ముఖ్య నేతలు ఒక రోజంతా పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో రాత్రి మూడు గంటల వరకు సమావేశమై ఢిల్లీలో తమ కార్యాచరణ గురించి ఒక నిర్ణయానికి వచ్చి మరుసటి రోజే ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాహుల్, సోనియా, మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్ తదితర నేతలను కలిసి తమ వాటాపై ఖచ్చితమైన హామీ తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. అత్యధిక శాతం ఉన్న బీసీలకు ప్రాతినిధ్యం వహించే బీసీ ఎమ్మెల్యేలను నిర్లక్ష్యం చేస్తే ఎలక్షన్?లో ఎటువంటి నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుందో వివరించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావాలంటే వారికి సముచిత స్థానం కల్పించాలని కోరనున్నారు.అయితే అధిష్ఠానాన్ని కలిసేందుకు గత నాలుగు రోజులుగా ఢిల్లీలో టీ-కాంగ్రెస్ బీసీ నేతల పడిగాపులు కాస్తున్నారు. అధిష్టానం పెద్దల అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూపులు తప్పటం లేదు. నాలుగు రోజుల ముందే కొందరు నేతలు ఢిల్లీ చేరుకోగా రెండు రోజుల క్రితం మరికొందరు బీసీ నేతలు చేరుకున్నారు. సెప్టెంబర్ 27 రాత్రి కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమై పలు అంశాలపై చర్చించారు బీసీ నేతలు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు బీసీ నేతలు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న వలసలు కూడా బీసీ నేతల సీట్లు తగ్గటానికి ప్రధాన కారణంగా మారింది. అయితే బీసీ నేతలు ఢిల్లీలో ఉండగానే ఖర్గేను కలిసి పార్టీలో చేరారు మైనంపల్లి, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు. 28న ఉదయం రాహుల్ గాంధీతోనూ మైనంపల్లి, తదితర నేతలు సమావేశమయ్యారు. ఇదే అంశం బీసీ నేతలను మరింత అసహనానికి గురి చేసేది. బీసీ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా కొత్తగా పార్టీలో చేరినవారికి క్షణాల్లో అపాయింట్మెంట్ ఇవ్వడం బీసీ నేతలకు నచ్చలేదు. అధిష్ఠానం తీరుపై తీవ్ర అసంతృప్తి, అసహనంలో టీ-కాంగ్రెస్ బీసీ నేతలు ఉండిపోయారు.అయితే ఎట్టకేలకు 28న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను టీ-కాంగ్రెస్ బీసీ నేతలు కలిశారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే కూడా బీసీ నేతల బృందాన్ని కలిశారు. మీడియా ముందుకు వెళ్లొద్దని, ఏ సమస్య ఉన్నా తనతో చర్చించవచ్చని వేణుగోపాల్ చెప్పినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను కలిసేందుకు బీసీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. బీసీలకు ఎమ్మెల్యే సీట్లను కచ్చితంగా కేటాయించాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా చెప్పడంతో రాహుల్ గాంధీని సైతం కలిసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

# అశ్రునయనాల మధ్య స్వామినాథన్ అంత్యక్రియలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్30 : హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్? స్వామినాథన్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. చెన్నైలోని బీసెంట్? నగర్? శ్మశాన వాటికలో స్వామినాథన్? పార్థివ దేహానికి ఆయనకు కుటుంబసభ్యులు అంత్యక్రియలు చేశారు. అంతకుముందుకు, శ్మశానవాటికలో పోలీసులు గౌరవవందనం సమర్పించారు. స్వామినాథన్ పార్థివదేహానికి చెన్నైలోని తేనాంపేటలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు, ప్రజలు అభిమానులు నివాళులర్పించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్, ప్రతిపక్ష నేత పళనిస్వామి తదితరులు స్వామినాథన్?కు నివాళులు అర్పించి.. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న స్వామినాథన్? చెన్నై గురువారం ఉదయం 11 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1925 ఆగస్టు7న తమిళనాడులోని కుంభకోణంలో జన్మించిన స్వామినాథన్.. ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలలో చదివారు. తరువాత కుంభకోణంలో మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. తండ్రి వైద్యుడు కావడం వల్ల మెడికల్ పాఠశాలలో చేరిన స్వామినాథన్.. 1943 నాటి భయంకరమైన బంగాల్? కరవును చూసి చలించిపోయారు. దేశాన్ని ఆకలిని నుంచి కాపాడాలనే లక్ష్యంతో వైద్యరంగం నుంచి వ్యవసాయ రంగానికి మారిపోయారు. త్రివేండ్రంలోని మహారాజా కళాశాలలో జువాలజీ నుంచి అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశారు. తర్వాత మద్రాస్ వ్యవసాయ కళాశాలలో చేరి బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 1949లో దిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో నుంచి సైటోజెనెటిక్స్‌లో పీజీ చేశారు. యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని వాగెనేంజెన్ అగ్రికల్చర్ యూనివర్శిటీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ విభాగంలో.. బంగాళాదుంపల జన్యువులపై పరిశోధన చేశారు. సోలానమ్ విస్తృతమైన అడవి జాతుల నుంచి బంగాళాదుంపకు జన్యువులను బదిలీ చేసే విధానాలను ప్రామాణీకరించడంలో ఆయన విజయం సాధించారు. 1950లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్లాంట్ బ్రీడింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేరి పీహెచ్?డీ చేశారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం, జెనెటిక్స్ శాఖ వద్ద పోస్ట్ డాక్టరల్ పరిశోధన చేశారు. 1954లో భారతదేశానికి తిరిగి వచ్చి.. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తగా పరిశోధనలు చేపట్టారు. వ్యవసాయ శాస్త్రవేత్తగా, జన్యుశాస్త్ర నిపుణుడిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆకలి, పేదరికం తగ్గించడంపై ఆయన ప్రధానంగా దృష్టి పెట్టి వ్యవసాయ రంగంలో పరిశోధనలు చేశారు. వరి, గోధుమ మొదలైన పంటలపై ఆయన చేసిన పరిశోధన వల్ల భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించింది. స్వామినాథన్ ఎన్నోపదవులను సమర్థంగా నిర్వహించారు. 1972 నుంచి 1979 వరకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సంస్థ జనరల్ డైరక్టర్‌గా పనిచేశారు. 1979 నుంచి 1980 వరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థకు 1982 నుంచి 1988 వరకు డైరక్టర్ జనరల్‌గా సేవలనందించారు. 1988లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ద కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రీసోర్స్ సంస్థకు అధ్యక్షునిగా పనిచేశారు. 20వ శతాబ్దంలో అత్యధికంగా ప్రభావితం చేసిన ఆసియా ప్రజల జాబితా "టైం 20" లో ఆయన పేరును టైమ్ మ్యాగజైన్ ప్రచురించింది. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యుత్తమ పురస్కారాలను అందించింది. 1989లో పద్మవిభూషణ్ అవార్డును ఆయన అందుకున్నారు. 1967లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్ పురస్కారాలతో కేంద్రం సత్కరించింది. 1971లో రామన్ మెగసెసే అవార్డును ఆయన అందుకున్నారు. 1987లో వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అవార్డు స్వామినాథన్‌ను వరించింది. 1999లో ఇందిరాగాంధీ శాంతి బహుమతి, 2013లో ఇందిరాగాంధీ సమైక్యత పురస్కారాన్ని స్వామినాథన్ అందుకున్నారు.

# నిజామాబాద్‌లో డెంగ్యూ కలకలం

(మొదటిపేజీ తరువాయి)

కిసాన్ నగర్ లో 24 గంటల వ్యవధిలో డెంగ్యూ లక్షణాలతో ఇద్దరు మహిళల మృతి చెందారు. మృతులు మధుప్రియ, తుంగెల లక్ష్మీ గా గుర్తించారు అధికారులు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్ లో డెంగ్యూతో ఆరుగురు మృతి చెందారు. దీంతో డెంగ్యూ మరణాలు ఆందోళన కలిగిస్తున్నారు. మరోవైపు కరీంనగర్‌లోని చిన్నపిల్లల ఆసుపత్రిలో కూడా డెంగ్యూతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూతో పాటు వైరల్ జ్వరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఇంట్లో ఒకరికి సోకితే.. మరొకరికి సోకింది. జ్వరంతో పాటు దగ్గు, జలుబు సమస్యలు కూడా వెంటాడుతున్నాయి. వృద్ధులకు జ్వరం తగ్గడం లేదు. ముఖ్యంగా దోమల వల్ల సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే అందులో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని చెబుతున్నారు. ట్యాంకులో నీరు నిలిచిపోవడంతో పాటు అపరిశుభ్రత కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయి. డెంగ్యూ నుంచి కోలుకోవడానికి సమయం పడుతుంది. అదే సమయంలో తాగునీరు కలుషితం కావడంతో ఎక్కువ మంది రోగాల బారిన పడుతున్నారు. క్లోరినేషన్ లేకుండా తాగునీరు సరఫరా చేయవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ లేకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని వైద్యులు చెబుతున్నారు. జ్వర పీడిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. డెంగ్యూ, వైరల్ జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. తీవ్ర జ్వరంతో ఆస్పత్రిలో చేరినట్లు రోగులు చెబుతున్నారు. ఏం తిన్నా వాంతులు అవుతున్నాయని అంటున్నారు. డెంగ్యూతో వైరల్ ఫీవర్స్ పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే దోమలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# కాంగ్రెస్ పెద్ద 420 పార్టీ

ఫ్యాక్టరీకి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే గ్యారంటీ కాదని, అది 420 పార్టీ అని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతును రాజుగా మార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాపాడుకుందామని పిలుపుని చ్చారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంత రైతులు ఫ్యాక్టరీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పైకి ఎదగాలని సూచించారు. ఖమ్మం జిల్లా ప్రజలు చాలా చైతన్యవంతులని మంత్రి కేటీఆర్ అన్నారు. వారెంట్ లేని కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేయాలనని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు కావాలన్నారు.

# మీరు ఏ దేశానికి భక్తులు?

నడవాలంటూ ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తీవ్రంగా ఖండిం చాడు. " మీరు దేశభక్తులా ఏ దేశానికి? పాకిస్తాన్ కా ఆఫ్ఘని స్తాన్ కా?"అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ కార్యక ర్తలు దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే కార్యకర్తలు.. తెలంగాణలో, కరీంనగర్ లో ప్రశాంతంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలి కోరుకుంటున్నాం.. కానీ బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీ కలిసి విధ్వంసం సృష్టించాలని కుట్ర చేస్తున్నాయని ఆయన అన్నారు. అసలు ఎవరు ఎవరి ఇండ్లపైకి, ఆఫీసులపైకి వెళ్లారు? మా బీజేపీ కార్యకర్తలేమైనా దారుస్సలాం ఎంఐఎం ఆఫీస్ పై దాడికి పోయారా? ఎంఐఎం కార్యకర్తల ఇళ్లపై దాడులకు పోయారా?.. మా ధైర్యాన్ని, సాహసాన్ని పిరికితనంగా భావిస్తే ఖబడ్దాం దారుస్సలాంపై జెండా ఎగరేస్తాం అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ అండ చూసుకుని అక్బరుద్దీన్ ఒవైసీ "ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎంఐఎం చెప్పినట్లే వినాలి.. మేం చెప్పినట్లే నడవాలి అని అన్నాడు అంటూ బండి సంజయ్ వ్యాఖ్యనించాడు. మీరు చెప్పినట్లు ఆడటానికి మాది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కాదు అణువుణా దేశభక్తిని నింపుకుని ధర్మం కోసం, ప్రజల కోసం పనిచేస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాషాయ జెండా పట్టు కుని తెగించి కొట్లాడే పార్టీ బీజేపీ అని బండి సంజయ్ తెలి పారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను నాశనం చేసేందుకు ఎంఐఎం కుట్రలు చేస్తున్నా నోరు మెదపరా? పాతబస్తీ ప్రజలు దశాబ్దాల తరబడి పేదరికంలోనే మగ్గుతున్నా పట్టించుకోరా? ఓల్డ్ సిటీ న్యూసిటీ కాకుండా చేస్తున్న కుట్రలను అడ్డుకోరా? అని ఆయన తెలిపారు.

# మోడీ ఇక్కడకు రావద్దు

ఉన్న పాలమూరును అల్లకల్లోలం చేసుందుకు మోదీ వస్తున్నారా అని ప్రశ్నించారు. ఇకపై ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమని పార్లమెంటు సాక్షిగా చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. తెలంగాణకు ఎగువన ఉన్న కర్ణాటకలోని అప్పర్ భద్రకు నేషనల్ స్టేటస్ ఇచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ సర్కారు వస్తే పాలమూరుకు జాతీయ హోదా ఇస్తామని చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ పుట్టుకపైనే విమర్శలు చేసిన ప్రధాని తమ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తారని ఎలా ఆశిస్తామన్నారు. సమైక్య రాష్ట్రంలో పెండింగులో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తి చేసి సాగు, తాగు నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని చెప్పారు. కానీ ప్రజల సమక్షంలో జాతీయ హోదా హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర బీజేపీదని విమర్శించారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన బీజేపీ సర్కారు.. తెలంగాణకు ఒక్క వైద్య కళాశాల కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మేం ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తూనే ఉంటాం, మీరు మోసపోతూనే ఉండండి అని చెప్పేందుకు మోదీ ఇక్కడకు వస్తున్నారా అని ఫైరయ్యారు. పార్లమెంటు సాక్షిగా మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలను మెచ్చుకుంటారని బయటకు వచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న 19 రాష్ట్రాల్లో తెలంగాణలో అమలు అవుతున్న ఒక్క పథకమన్నా ఉన్నదా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఏ వేదిక పైనుంచైతే ప్రసంగిస్తారో అక్కడి నుంచి చూస్తే కరివెన ప్రాజెక్టు కనిపిస్తుందని, సమీపంలోనే ఉదండాపూర్ రిజర్వాయర్ ఆ పార్టీ నేతలను వెక్కిరిస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ దేశం తలెత్తుకునేలా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే సహకరించాల్సిన ప్రధాని ఇలా విద్వేషం రగిల్చేలా మాట్లాడడం ఎంతవరకు సబబని నిలదీ శారు. తెలంగాణ డబ్బులతో ప్రాజెక్టులు కట్టుకుంటాము కాని కృష్ణానదిలో నీటివాట తేల్చాలన్నారు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడేం పని అని ప్రశ్నించారు. అడ్డదారుల్లో రాష్ట్రంలో పాగావేయాలని బీజేపీ చూస్తున్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అభివృద్ధి చెందు తున్న తెలంగాణను బీజేపీ నాశనం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. మోదీకి గుజరాత్‌పై ఉన్న పాలమూరుపై లేదని విమర్శించారు. తెలంగాణ పుట్టుకపై ప్రధాని విషం గక్కారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# జమిలిపై రాజకీయ ప్రహసనం !

జమిలి ఎన్నికలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం కూడా ఓ ప్రహసనంగా మారింది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఏర్పాటు అంతా దీనిచుట్టే పరిభ్రమించింది. ఇందుకోసమే ప్రత్యేక సమావేశాలు అంటూ విపక్షాలు దుమ్మెత్తి పోశాయి. అయినా ప్రభుత్వం ఎక్కడ కూడా ఈ విషయం ప్రకటించలేదు. ప్రత్యేక సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో చెప్పలేదు. అత్యవసరంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో కమిటీ ఏర్పాటు చేశారు. కోవింద్ కూడా ఒకటి, రెండు భేటీలు నిర్వహిం చారు. కానీ ఎటూ తేల్చలేదు. మొత్తంగా ఈ వ్యవహారం ఓ ప్రహసనంగా మారింది. జమిలి అంటూ ప్రచారాలు వదలడం..తీరా చర్చలోకి వచ్చాక దానిపై సమాధానం చెప్పకుండా మొహం చాటేయడం అలవాటు చేసుకున్నారు. ఇదంతా ఓ ఎత్తుగడగా భావించాలి. ఎందుకిలా చేస్తున్నారోఇప్పటికీ అర్థం కావడం లేదు. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ నిబంధనల ప్రకారం జమిలి ఎన్నికలు సాధ్యం కాదని, పలు సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నదని లా కమిషన్ ఇప్పటికే తన ముసాయిదా నివేదికలో కేంద్రానికి తెలిపింది. అయితే జమిలి నిర్వహణపై తుది నివేదిక ఇంకా ఖరారు కాలేదు. పలు అంశాలపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదని, ఆ కారణంగానే ఆలస్యం అవుతున్నట్టు తెలుస్తున్నది. దీనిపై లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి బుధవారం ఢిల్లీలో మాట్లాడుతూ జమిలి ఎన్నికల నివేదిక రూపకల్పనలో ఇంకా కొంత వర్క్ చేయాల్సి ఉన్నదని, నివేదిక ఖరారుకు ఎలాంటి కాల వ్యవధి పెట్టుకోలేదని పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా లా కమిషన్ కూడా ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని తేల్చింది. జమిలివైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో లా కమిషన్ తన కసరత్తును ముమ్మరం చేసింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు 2029 నుంచి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ఫార్ములా రూపొందిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాన్ని పొడిగించడం లేదా తగ్గించడం ద్వారా లోక్‌సభ ఎన్నికలతో పాటే అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించేలా ఫార్ములా రూపకల్పనపై లా కమిషన్ కసరత్తు చేస్తున్నదని తెలిపాయి. అలాగే లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా ఉండేలా చూసేందుకు ఒక యంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్టు పేర్కొన్నాయి. జమిలి ఎన్నికల సమయంలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు దశలవారీగా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని, అటువంటి సమయంలో ఓటర్లు రెండు ఎన్నికల కోసం ఒక్కసారి కంటే ఎక్కువసార్లు పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సి రాకుండా లా కమిషన్ విధివిధానాలు రూపొందిస్తున్నదని పేర్కొన్నాయి. జమిలి ఎన్నికలను నిర్వహించొచ్చనే అభిప్రాయంలో ఉన్న లా కమిషన్.. ఇంత భారీ ప్రజాస్వామ్య ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన పక్రియలపై పనిచేస్తున్నదని తెలిపాయి. ప్రస్తుతానికి లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి ఎన్నికల నిర్వహణలో సూచనలు చేయాలని కేంద్రం లా కమిషన్‌ను ఆదేశించగా, వీటితోపాటుగా స్థానిక సంస్థల కూడా ఎన్నికలు నిర్వహించే విషయంలో సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు చేసేందుకు ఇటీవల మాజీ రాష్ట్రపతి కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లా కమిషన్‌కు ఇచ్చిన ఆదేశాల పరిధిని స్థానిక సంస్థలకు కూడా విస్తరించొచ్చని వర్గాలు తెలిపాయి. ఇక ఏడాదిలో రెండు దశల్లో మూడు అంచెల్లో ..లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించేలా లా కమిషన్ ఒక సిఫారసు చేయొచ్చని వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు కలిసి ఒకసారి, రెండో దశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా సూచన ఉంటుందని పేర్కొన్నాయి. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే విషయంలో కేంద్రంలోని మోదీ సర్కార్ చేసిన ప్రతిపాదనకు లా కమిషన్ 2018, ఆగస్టులో ఆమోదం పలికింది. అప్పటి నుంచి జమిలి ఎన్నికల అంశం లా కమిషన్ వద్ద కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్నది. అయితే జమిలికి జెండా ఊపాలన్న ప్రయత్నాల్లో భాగంగానే మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని ప్రకటించింది. వర్షాకాల సమావేశాలు పూర్తయి నెల రోజులు కూడా పూర్తి కాలేదు. శీతాకాల సమావేశాలు జరిగేందుకు మరో నెలన్నర కంటే తక్కువ సమయమే ఉన్నది. మరెందుకు ఈ ప్రత్యేక సమావేశాలు అన్న అనుమానా లు వచ్చినా ప్రభుత్వం విషయం చెప్పలేదు. జమిలిపై నిర్ణయాలా...ముందస్తు ఎన్నికలు జరుగుతాయా అన్న చర్చ దేశ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా కారణాలను వివరించాల్సి ఉంటుంది. కాని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరిపేందుకు కారణాలేమిటో చెప్పనేలేదు. పార్లమెంట్ సమావేశాల్లో ఏమి చర్చిస్తారో చెప్పలేకపోయారు. స్వాత ంత్య్ర వచ్చిన తర్వాత 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాబో యే అమృతకాలం సందర్భంగా జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్ వంటి కీలకమైన నిర్ణయాల గురించి చర్చిస్తారని, కొన్ని ముఖ్యమైన బిల్లు లు ఉంటాయని చెబుతూ వచ్చారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ప్రకటించిన ఒకటి రెండురోజుల్లోనే మోదీ ప్రభుత్వం జమి లి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ప్రకటించింది.

# “రక్త దానం ఆరోగ్యానికి ప్రయోజనకరం”

## అక్టోబర్ 1...జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం


(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.

కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి AB అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు.




శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని “ప్లాస్మా” అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని “గ్రహీత” అని, ఇచ్చే వ్యక్తిని “దాత” అని అంటారు. AB గ్రూప్ రక్తం కలిగిన వారిని “విశ్వదాత” అని, AB గ్రూపుల రక్తం కలిగినవారిని “విశ్వ గ్రహీత” అని అంటారు.

రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగ పడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయ వచ్చంటే.. AB గ్రూప్ వారు AB గ్రూప్ కి, AB గ్రూప్ వారు , AB గ్రూపుల వారికి కి, ABవారు AB(గ్రూపుల వారికి కి, ఘాదీ గ్రూప్ వారు AB(గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఘాదీగ్రూప్ వారు అన్ని గ్రూపుల వారి నుంచి. ఘాదీ గ్రూప్ వారు ఘాదీ గ్రూపుల వారి నుంచి, ఘాదీ గ్రూప్ వారు ఘాదీ గ్రూపుల వారి నుంచి, ఘాదీ గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి.

తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.

రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది.

కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం “ఒ” గ్రూప్‌దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది.రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు.ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు.రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధి గ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# ఆ ఊరు మహిళలు ఆ ఐదు రోజులు దుస్తులు ధరించరు!

పిన్ వ్యాలీ, (హిమాచల్‌ప్రదేశ్), సెప్టెంబర్ 30 : ప్రపంచం 21వ శతాబ్దంలో శర వేగంగా పరిగెడుతోంది. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కానీ, ఇప్పటికీ స్త్రీల పట్ల అమానుష చర్యలు ఆగట్లేదు. ఆచారాల రూపంలో అవి కొనసాగుతూనే ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్ లో ని ఓ గ్రామంలోని ఒక వింత ఆచారం తాజాగా వెలుగులోకి వచ్చింది. అదేంటంటే మహిళలు ఏకంగా ఐదు రోజులు దుస్తులు ధరించకుండా ఉంటారట. ఇదెక్కడ ఆచారం అనుకోవద్దు.. ఇది నిజమే. ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రాలు మారుతున్న కొద్దీ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు మారుతూ ఉంటాయి. అయితే ఈ ఆచారాలు కొన్ని వింతగా, ఆశ్చర్యంగా అనిపిస్తాయి కూడా. కట్టుబాట్లు ప్రతి ప్రాంతంలోనూ ఉన్నా.. కొందరు మాత్రమే వాటిని ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తుంటారు. నగరాలతో పోలిస్తే గ్రామస్థులు ఆచార వ్యవహారాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అలాంటి ఓ గ్రామం గురించే మనం ఇప్పుడు తెలుసుకోబోయేది. ఈ గ్రామంలో ఓ వింత ఆచారాన్ని స్థానికులు పాటిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ లోని మణికర్ణ లోయలో ఉంటుంది పిని అనే గ్రామం. ఇక్కడ శతాబ్దాల నాటి ఆచారాన్ని ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఈ గ్రామంలో మహిళలు పూర్తిగా దుస్తులు లేకుండానే ఉంటారు. ఒంటిపై నూలు పోగు కూడా ఉండదు.మహిళలు దుస్తులు లేకుండా ఉండే ఈ ఆచారాన్ని పిని గ్రామస్థులు ఏడాదంతా పాటించరు. సంవత్సరంలో 5 రోజుల పాటు ఒంటిపై బట్టలు లేకుండా ఉంటారు మహిళలు. అయితే ఈ సమయంలో వారు ఇల్లు వదిలి బయటకు రారు. ఇంటి పట్టునే ఉంటారు. అలాగే ఈ ఐదు రోజుల పాటు ఇతరులు ఎవరూ ఈ గ్రామంలోకి అడుగు పెట్టడానికి వీల్లేదు. బయటి వ్యక్తులు ఎవరూ రాకుండా అడ్డుకుంటారు. శతాబ్దాల నాటి ఈ ఆచారాన్ని ఇప్పటికీ పాటిస్తున్నారు పిని గ్రామస్థులు.అలా కాకుండా ఆ ఆచారాన్ని ఉల్లంఘిస్తే కీడు జరుగుతుంది అని అక్కడి ప్రాంత ప్రజల నమ్మకం. అయితే ఈ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలలో వైరల్ అవ్వటంతో.. ఇదెక్కడి వింత ఆచారం అంటూ.. సమాజం అన్ని విషయాలలో ముందుకు పోతుంది కానీ.. ఇటువంటి విషయంలో మాత్రం ఇంకా వెనుక బడే ఉంది అంటూ కామెంట్లు పెడుతున్నారు ఈ ఆచారాన్ని పాటించడం వెనక ఓ కథను చెబుతున్నారు పిని గ్రామస్థులు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




‘ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# మౌనం కలహం నాస్తి




రోజూ చెట్టాపట్టాలేసుకుని తిరిగే వీరు, నూరు ఇద్దరూ ఎందుకో తెగ వాదులాడుకుంటున్నారు.మొదట చిన్న చిన్న మాటలతో మొదలైన వాదులాట కాస్త వీధి చివర వరకు వినపడుతోంది. ఒకరికొకరు ఏమాత్రం తీసిపోకుండా యుద్ధంలో సైనికులు పోరాడుతున్నట్లు మాటల యుద్ధం చేసుకుంటున్నారు. ఆవేశం తగ్గగానే కాసేపటికి ఎవరి దారిన వారు వెళ్లిపోయారు.

ఇలా రోజూ ఒకరికొకరు తారస పడినప్పుడల్లా వాదులాడుకోవడం చూసిన వీధిలోని ప్రజలు అందరూ కలిసి ఎటువంటి సమస్యకు అయినా చక్కటి పరిష్కారం చూపే పెద్దయ్య దగ్గరకు వెళ్లి వారిద్దరి గురించీ చెప్పారు. అది విని పక పక నవ్విన పెద్దయ్య “వారిద్దరిలో ఎవరు మంచివారు?” అని అడిగారు. అదేం ప్రశ్న పెద్దయ్య వారిద్దరూ కూడా చాలా మంచి వారు , కాకపోతే మాట్లాడటం మొదలు పెడితే చాలు ఆరుపులతో ఇద్దరూ ఊగిపోతారు అన్నారు.రేపు ఒకసారి ఇద్దరినీ నా దగ్గరకు పంపండి వారి మధ్య మునుపటి వలే స్నేహం చిగురింపజేస్తాను అన్నాడు. ఇద్దరూ కలిసి పెద్దయ్య దగ్గరికి వెళ్లి కూర్చున్నారు.ముందుగా నూర్ నువ్వు బయటకు వెళ్ళు అన్నాడు పెద్దయ్య. “చూడు వీరు మీరిద్దరూ మంచి స్నేహితులని అందరికీ తెలుసు కాబట్టి ఈసారి మీ మధ్య వాదన జరిగినప్పుడు నువ్వు కాస్త మౌనం పాటించు ఆపై కూడా ఇలానే జరిగితే మళ్ళీనా దగ్గరకు రండి “అన్నాడు పెద్దయ్య.సరే అంటూ వెళ్లి పోయాడు వీరు.మరుసటి రోజు ఇద్దరు ఒక చోట తారసపడ్డారు, అందరిలో లాగే మాట మాట పెరిగింది పెద్దయ్య చెప్పిన మాటలు గుర్తొచ్చిన వీరు ఇక ఒక మాట కూడా మాట్లాడకుండా మౌనం వహించాడు. ఏమాత్రం తగ్గని నూర్ ఆవేశం లో మాటకు మాట పెంచుకొంటూ ఒకా నొక సందర్భంలో “అవును అతను ఏమి మాట్లాడక పోయినా నేను మాత్రం అతడిని అనడం బాగోలేదని తాను ఆ విషయాన్ని పక్కనపెట్టాడు.

దీన్ని రోజులతరబడి గమనించిన చుట్టు పక్కల వాళ్ళు వీరిద్దరూ తిరిగి మంచి స్నేహితులుగా మారడం గమనించారు. ఇదంతా కేవలం పెద్దాయన వల్లే జరిగిందని గ్రహిoచి ఆయన దగ్గరకు వెళ్లి “ మీరేం చెప్పారో కానీ వీరు,నూరు ఇద్దరు ఏమాత్రం వాదులాడుకోవడం లేదు, ఎంతో సఖ్యంగా ఉంటున్నారు ఇంతకీ మీరు వాళ్ళకి ఏం చెప్పారు అన్నారు.అందుకు వాళ్ళకే కాదు ఇది అందరికీ చక్కని మంత్రం “మౌనం కలహం నాస్తి”.

**సింగంపల్లి శేష సాయి కుమార్,**
**రాజంపేట,అన్నమయ్య జిల్లా ,**
**8639635907**

# “పీడిత ప్రజల గొంతుక, తెలంగాణ బెబ్బులి నల్లా నర్సింహ్ములు





కడ’వెండి’ గిన్నెలో కడిగిన తెల్లని ముత్యమతను/ శ్రమజీవుల బువ్వకుండలో కుతకుత ఉడికిన ఎర్రని మెతుకతను/ దోపీడీ గడీలపై సంఘమయి/ దౌర్జన్యాల మీద గుతుపయి/ పీడితుల్ని ఏకం చేసిన ‘నల్ల పులి’ అతను. తెలంగాణా ఉద్యమ చరిత్రలో గుర్తింపు నోచుకోలేక చీకటిలో మిగిలిన వీరులెందరో.. సాయుధులై నేల రాలిన తారలెందరో.. పోరు వెనుక దాగిన కన్నీటి గాథలెన్నో.. వారి త్యాగాలను స్పృశించి, గౌరవించాల్సిన బాధ్యత మనందరిది. ఇదే కోవకు చెందిన మరో తార, సాయుధ పోరాటానికి ఊపిరిగా నిలిచిన తెలంగాణ బెబ్బులి, నల్ల పులి నల్లా నర్సింహ్ములు.. (జననం 02-10-1926, మరణం 05-11-1993) ఆయన ఉద్యమ ప్రస్థానంపై విస్తృత చర్చ, పరిశోధన, ప్రచారం అవసరం..‘జనగామ’ పోరాటాల పురిటి గడ్డ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిస సంకెళ్ల నుండి స్వేచ్ఛ కోసం పోరాడి నేల రాలిన అమరులెందరో ఈ నేల చరిత్రలో శాశ్వత స్థానాన్ని నెలకొల్పుకున్నారు. సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి ఎందరో పోరాటయోధులకు పురుడుపోసిందీ నేల.ఇదే నేలపై కడవెండి గ్రామంలోని ఓ సామాన్య చేనేత కుటుంబం నల్ల లచ్చమ్మ - లచ్చయ్య దంపతులకు 02 అక్టోబర్ 1926 రోజున ఉదయించిందో కిరణం. తన జీవితాన్ని సమాజానికి అంకితమిచ్చి, చీకటిపాలైన పీడిత బతుకుల్లో వెలుగులు నింపి నల్ల సూరీడయ్యాడతడు..

‘కడవెండి గ్రామాన నల్లోల నర్సిమ్మ /
పేర్జెప్పి గుంజి కొట్టెరా దొరగాడా /
నీకైన మొనగాడురా..!’

అంటూ.. ప్రజలు కీర్తించే స్థాయికి ఎదిగాడు, వారి మనసుల్లో శాశ్వతంగా ఒదిగాడు, సాయుధ పోరాటంలో సామాన్యుడి చేత ఆయుధమై నిలిచాడు. ఆయన ప్రస్థానం సుధీర్ఘంగా తన చివరి శ్వాస 05 నవంబర్ 1993 వరకు సాగింది. వీర తెలంగాణ విమోచన పోరాటంలో తన అనుభవాలను, నాటి పరిస్థితులను 1989లో ‘తెలంగాణ సాయుధ పోరాటం - నా అనుభవాలు’ అనే పేరుతో విశాలాంధ్ర సౌజన్యంతో పుస్తకాన్ని ప్రచురించాడు.ఒకవైపు నిజాం ప్రభువు రజాకార్ అనే ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజల్ని అత్యంత కిరాతకంగా హింసిస్తుండటం, అనేక అరాచకాలు, మహిళలపై అకృత్యాలకు పాల్పడుతుండటంతో యావత్ సంస్థానంలో ఉవ్వెత్తున నిరసన జ్వాలలు చెలరేగాయి. ఎదురు తిరిగిన వారిని, ప్రశ్నించిన వారిని జైలుపాలు చేయడం, ఉరిశిక్షలు విధించటం సాధారణంగా మారింది. ఎందరో వీరుల బలిదానాలు కళ్లారా చూసిన ప్రజలు తిరగబడి ఆయుధాలు చేపట్టారు. ఈ పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటంగా ప్రపంచ వ్యాప్త గుర్తింపునొందింది. నల్లా నర్సింహ్ములు తన పుస్తకంలో ఒక సంఘటనను వివరించిన తీరు నాటి పరిస్థితులకు అద్దం పడుతుంది..‘ఒకనాడు దొర రామచంద్రం ఓ గ్రామంలోని బజారుకు వెళ్తున్న సందర్భంలో పొరపాటున ఒక రైతు తన ఇంటిముందు అరుగుపై కూర్చున్నాడు. దొర వచ్చిన విషయాన్ని రైతు గమనించలేదు, ఇంకేముంది ఆ గ్రామంలోని ఇండ్లముందరి అరుగులన్ని మూలమట్టం కూలగొట్టించాడు’ అంటూ.. నాటి ప్రజల నిస్సహాయ, దౌర్భాగ్య పరిస్థితులను తెలియజేశారు.నల్లా నర్సింహ్ములు చారిత్రాత్మక తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించడమే కాదు, తానే ప్రత్యక్షంగా సాయుధ దళాలను నిర్మాణం చేసేవాడు. విప్లవ గేయాలతో ప్రజల్లో చైతన్యాన్ని, స్వాతంత్ర్య కాంక్షని నూరిపోసేవాడు. సామాన్య పౌరులను పోరాట యోధులుగా తీర్చిదిద్ది నైజాం ప్రభుత్వ దురాగతాలను, భూస్వాముల అరాచకాలను ప్రతిఘటిస్తూ వీరోచితంగా దాడులు చేసేవారు. ఎన్నో సార్లు ఎంతో మంది పోలీసుల చేతికి చిక్కి చిత్రహింసలకు గురయ్యేవారు. పలువురు హత్యాకాండకు ఆహుతయ్యారు, పలువురు ఆత్మబలిదానాలు చేస్కునేవారు, పలువురు ఉరిశిక్షకు ప్రాణాలు వదిలేవారు. ఇలా అమరులైన వారి సంఖ్య వేలల్లో, లక్షల్లోనే ఉంటుంది.నిజాం పై సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో - సైనిక చర్య తరువాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. ఆ తరువాత అరణ్యాలను దాటి జనజీవన స్రవంతిలోకి వచ్చిన నర్సింహ్ములును సైనికాధికారులు పట్టుకున్నారు. మూడు ప్రధాన కేసుల్లో నిందితుడిగా, రజాకార్ ఇన్ఫార్మర్లను హతమార్చిన కేసులో నర్సింహ్ములుకి ఉరిశిక్ష పడింది. ఆ తరువాత కొంత కాలంలోనే ప్రభుత్వం పలువురిని అరెస్ట్ చేసి ఉరిశిక్ష విధించింది, అయితే అందులో ఇద్దరు యువకులు కూడా ఉన్నారు. నాటికి ఇంకా నర్సింహ్ములుకి ఉరిశిక్ష అమలు కాలేదు, టైమ్ మాగజైన్ ‘బాలుడికి ఉరిశిక్ష’ అనే శీర్షికతో వార్త ప్రచురించడం, భారీ ఎత్తున నిరసన సెగలు తగలడం, యువత భారీ ర్యాలీలు చేపట్టడం వంటి పర్యవసానాలు మరియు లండన్ నుండి డి.ఎన్.ప్రింట్ బృందం రాష్ట్రపతి బాబూ జగజ్జీవన్ రావ్ ని సంప్రదించగా, ఆయన స్పందించి ఉరిశిక్షని యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. ఏడేళ్ల సాధారణ శిక్ష అనంతరం విడుదల అయ్యాడు.ప్రభుత్వం, సమాజం, మేధావులు నల్లా నర్సింహ్ములు పోరాట ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# బి.ఆర్.ఎస్. పార్టీకి వరుస రాజీనామాల పర్వం

## సీనియర్ నాయకుడు కొత్తూరి సాగర్ రాజీనామా

### కాంగ్రెస్ పార్టీ లో చేరిక



జమ్మికుంట సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): హుజురాబాద్ నియోజకవర్గం లో అధికార బి ఆర్ ఎస్ పార్టీ కి వరుస రాజీనామాల పర్వం కొనసాగుతుంది, నిన్న తనుగుల ఎంపీటీసీ వాసలా నిరోషా రామస్వామి రాజీనామా చేయగా, ఈ రోజు జమ్మికుంట కు చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొత్తూరి సాగర్ శనివారం బి.ఆర్.ఎస్. పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ లోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కొత్తూరి సాగర్ మాట్లాడుతూ ....ప్రజల కోసం పోరాడే నాయకుడు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి రావడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న పాల్గొన్నారు.

# హుజురాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనండి: జిల్లా సాధన కమిటీ పిలుపు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): హుజురాబాద్ కేంద్రంగా మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని గత ఏడు సంవత్సరాలుగా ప్రజలు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలను సమర్పించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని సైదాపూర్ మాజీ ఎం.పి.పి. పొడిశెట్టి వెంకటరాజం, భారత్ బచావో నాయకులు భీమోజు సదానందంలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు శనివారం భీమదేవరపల్లిలో విలేఖరులతో మాట్లాడుతూ%ొా%. హుజురాబాద్ కేంద్రంగా 13 మండలాలతో కూడిన జిల్లా ఏర్పాటు చేసేందుకు అన్నివిధాల అనుకూలంగా ఉంటుందని, హన్మకొండ ఒకే కేంద్రంలో హన్మకొండ, వరంగల్ జిల్లాలను నిర్వహించే బదులు, హుజురాబాద్ కేంద్రంలో జిల్లాను ఏర్పాటు చేస్తే మెజారిటీ ప్రజలకు ప్రభుత్వ పరిపాలన అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. హుజురాబాద్ కేంద్రంగా పి.వి. పేరున జిల్లా ఏర్పాటు విషయమై అక్టోబర్ ఒకటిన సాయంత్రం నాలుగు గంటలకు హుజురాబాద్ లోని సిటీ సెంట్రల్ పంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశానికి భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు, రైతులు, కులసంఘాల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# స్వతంత్ర సమరయోధుల స్మరణే లక్ష్యంగా ‘ఆజాదీకా అమృత్ మహోత్సవ్’



భీమదేవరపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఆజాది కా అమృత్ మహోత్సవ్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా “నా మట్టి – నా దేశం” అనే కార్యక్రమాన్ని తపాలా శాఖ ఆధ్వర్యంలో పీవీ స్వగ్రామం వంగర గ్రామంలో శనివారం పెద్దపెల్లి డివిజన్ పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్, వంగర సర్పంచ్ ఆలూరి రజితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా%. ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి స్వాతంత్ర సమరయోధుల గడ్డ నుండి మట్టి సేకరణలో భాగంగా మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర నుండి మట్టి సేకరిస్తున్నామని అన్నారు. అమృత కలశంలో మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీకి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డివిజన్ పోస్టల్ అసిస్టెంట్ సుపరింటెండెంట్ సునీల్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ జమ్మికుంట మోహన్, వంగర సబ్ పోస్ట్ మాస్టర్ రజినీకాంత్, తపాల శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ‘శతాధిక వృద్ధురాలు రాజీరమ్మ మృతి’

## 110 సంవత్సరాలు బ్రతికిన రాజీరమ్మ



ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన కాతగొండ రాజీరమ్మ 110 సంవత్సరాలకు పైగా జీవించి ఈరోజు అనారోగ్య కారణంగా వృత్తి చెందగా నివాసానికి వెళ్లి పార్థవ దేహానికి పూలమాల వేసి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు మరియు బిసి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు గారు నివాళులు అర్పించారు. రామారావు మాట్లాడుతూ.... మా గ్రామంలో 100 పై సంవత్సరాలు జీవించిన ఏకైక వ్యక్తి రాజీరమ్మ అని అన్నారు. ఆమె ఐదుగురు కుమారులు ఒక కుమార్తె మరియు మనవళ్లు మనవరాలు ముని మనవరాలు ముని మనవడుల చూసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమా సమ్మయ్య మరియు వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఇంద్ర నగర్ లో ఉచిత వైద్య శిబిరం




సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో నేడు ఆదివారం తిరుమలగిరి కానాజిగూడ లోని ఓల్డ్ డైరీ ఫామ్ రోడ్డు ఇంద్ర నగర్ కమ్యూనిటీ హాల్ లో జనహిత సేవా ట్రస్ట్ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు. పేషెంట్లకు ప్రముఖ వైద్య నిపుణులు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని ఇంద్ర నగర్, కానాజీ గూడ ప్రజలు వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శ్రమదానం



కోరుట్ల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు ): శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో -ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా (ఎస్ హెచ్ ఎస్) కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) విభాగం ఆధ్వర్యంలో స్థానిక కళాశాల ప్రాంగణంలో శనివారం రోజున శ్రమదానం కార్యక్రమం విజయవంతమయ్యింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గతంలో నాటిన మొక్కల సమీపంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు,ఇతర చెత్తా చెదారాన్ని శ్రమదానం ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ నాటిన మొక్కలకు నీటి వసతిని కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలనువిజయవంతం చేస్తున్న కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. వెంకయ్యను ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 15 వ తేదీ నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే. వేంకయ్యతో పాటు లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కీర్తి ప్రతిష్టలు పెరగటానికి ఎన్ ఎస్ ఎస్ విభాగం ఎంతో దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ తో పాటు కళాశాల సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు తదితరుల ప్రోత్సాహం వల్లనే ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే. వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు. శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి ప్రోత్సాహం వల్లనే ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ స్వర్ణకార సంఘ అభివృద్ధి పనులకు

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ స్వర్ణకార సంఘంలో ఎస్డిఎఫ్ నిధులు 10 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్. ఈ కార్యక్రమం అనంతరం శ్రీ దుర్గ సేవా సమితి వారి కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కులవృత్తుల ప్రోత్సాహానికి కృషి. తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుంది. దేశానికి తెలంగాణ పథకాలు ఆదర్శం. కెసిఆర్ పథకాలతో ప్రజలకు భరోసా. ఉమ్మడి రాష్ట్రంలో కుల వృత్తులు నిర్వీర్యం. ఉపాధి లేక వలస వెళ్లిన దుస్తితి అని అన్నారు. నేడు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ కు వలసలు పెరిగాయి. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగు అయ్యాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనిల్, డిఈ రాజేశ్వర్, నాయకులు సత్యం, గిరి, రంగు రాజయ్య, స్వర్ణ కార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి



## జువ్వాడి కృష్ణారావు డిమాండ్

మెట్ పల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడీ కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెట్ పల్లి పట్టణంలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల దీక్ష శిబిరం సందర్శించిన సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.... తక్కువ వేతనంతో ఎక్కువ సేవలందిస్తున్న ఆశ వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని వారి కనీసహక్కులు అయినా నెలకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అలాగే ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ సదుపాయం కూడా కల్పించాలని సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల డిమాండ్ తక్షణం నెరవేర్చాలని కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అందే మారుతి, మహిళా అధ్యక్షురాలు భవితరాణి, జెట్టి లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మెట్ పల్లి తహసిల్దార్ సత్యనారాయణ తండ్రి అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువాడి కృష్ణారావు తహసిల్దార్ నడిమెట్ల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. వెంట పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, అందే మారుతి ఉన్నారు.



ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు జనహృదయనేత ఎమ్మెల్యే సతీష్ బాబు జన్మదిన సందర్భంగా గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న గ్రామ ఉపసర్పంచ్ రమా సమ్మయ్య, వార్డు సభ్యులు, గ్రామ సభ్యులు.

# కేటీఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు) : అక్టోబర్ 3వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జగిత్యాల పర్యటన నేపథ్యంలో పలు అభివృద్ధి కార్య క్రమాలు ప్రారంభిస్తున్న సందర్భంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్, రాయికల్ పట్టణ వర్తక సంఘంలో వేరు వేరుగా సమీక్షా సమావేశం నిర్వహించి, కేటీఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

# గృహలక్ష్మిలో గల అనర్హులను గుర్తించాలని వినతిపత్రం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): సొంత జాగా ఉండి ఇళ్లులేని నిరుపేదల కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందించనుంది. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 80 శాతం వాటా ఉండాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ గృహలక్ష్మికి ఎంపిక చేసిన మొదటి విడతలో చాలామంది అనర్హులు ఉన్నారని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్ ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ, అనర్హులను గుర్తించి, రీ సర్వే చేయాలని, ఇల్లు లేని పేదోడి సొంతింటి కలను నిజం చేయాలని కోరారు.

# జిల్లా కేంద్ర తపాల కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో “ మేరీ మట్టి మేరీ దేశ్ “ ర్యాలీ



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను గుర్తుచేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని జిల్లా తపాలా శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ‘మేరీ మట్టి మేరీ దేశ్’ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన తపాలా కార్యాలయం నుండి టవర్ సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

# వినస్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

## “డ్రా” లో లడ్డు ను కైవసం చేసుకున్న ఏబరి శ్రీను



చిగురుమామిడి సెప్టెంబరు 30 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో వీనస్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో, దాండియా ఆటపాటలతో మహిళలు, యువకులు, నృత్యాలతో గ్రామంలో స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించి సంఘజీపేట చెరువులో నిమజ్జనం చేశారు. ముందుగా లడ్డు లక్కీ డ్రా లో లడ్డు ను కైవసం చేసుకున్న ఎంబారి శ్రీనుమరియు విగ్రహ దాత గట్టు కిరణ్ కుమార్ శిరీష దంపతులకు స్వామి వారి కండువాతో సన్మానించి లడ్డూను అందజేయడం జరిగింది. అనంతరం యూత్ సభ్యులు, యువకులు, పిల్లలు డ్రెస్ కోడ్ తో డ్యాన్సులతో మహిళలు, కోలాటాల ఆట పాటలతో అందరిని అల్లరించారు. ఈ వేడుకలకు గ్రామ నాయకులు, వినస్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు. మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ గీకురు రవీందర్



చిగురుమామిడి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు) హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ 58వ జన్మదినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీ గీకురు బిఆర్ఎస్ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ తో పాటు కరీంనగర్ జిల్లా రైతుబంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మహంకాళి కొమురయ్య, వంతడుపుల దిలీప్ కుమార్, చేల్పూరి విష్ణుమాచారీ, గడ్డం అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# జన హృదయనేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల శాఖ



ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ముఖ్య అతిధులుగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్. ఎంపీపీ మేకల స్వప్న హాజరయ్యారు. బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి బాణాసంచా కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని వారు దీర్ఘాయుష్షుతో నిండు నూరేళ్లు జీవించాలని రాబోవు రోజుల్లో హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్.వైస్ ఎంపీపీ తంగెడ నగేష్. రైల్వే బోర్డ్ సభ్యులు యేల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి. బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి అధ్యక్షులు విక్రమ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్.మండల కార్యదర్శి జెద్సన్, యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సర్పంచులు, మహిళా ఎంపిటిసిలు, మండల సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, రాజేశ్వరరావు, దేవేందర్రావు, చంద్రమౌళి, సూరయ్య, రాజు, వెంకన్న, సంపత్రావు ఐలయ్య, శివాజీ శ్రీనివాస్, సదానందం, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ స్వామి రావు, నవీన్ కార్తీక్ సాంబారాజు రంజిత్, రవి ప్రసాద్, ప్రవీణ్, రవీందర్, శ్రవణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఈనెల 3న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణీ ప్రవీణ్ కోరారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఈనెల 3న జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ 30 సెప్టెంబర్ (ప్రజామంటలు): హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ 58వ జన్మదినోత్సవం సందర్భంగా వేలాదిమంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. సెప్టెంబర్ 29వ తేదీ రాత్రి 12 గంటలు సమీపించగానే సెప్టెంబర్ 30 ఎమ్మెల్యే సతీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వేలాది మంది కార్యకర్తలు, యువకులు, ప్రజాప్రతినిధులు, అభిమానుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో సత్కరించారు . శనివారం ఉదయం ఎమ్మెల్యే సతీష్ కుమార్- షమితమ్మ దంపతులు హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని మండలాల నాయకులు, హుస్నాబాద్ మున్సిపాలిటీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు వేలాదిగా తరలివచ్చి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే అభిమానులు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, రక్తదాన శిబిరాలు, స్కూల్లలో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు, హాస్పిటల్లలో రోగులకు పండ్లు అందించారు, అన్నదాన కార్యక్రమం, వివిధ సామాజిక కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఈ పుట్టినరోజు సందర్భంగా ఇంకా బాధ్యత పెరిగిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇంకా విస్తృతంగా ప్రజలకు సేవ చేస్తానని, నియోజకవర్గంలో విద్య, వైద్యం, సంక్షేమం, ఉపాధి కల్పనల రంగంలో వేలకోట్లతో నిధులు తెచ్చి అభివృద్ధి పరిచానని, ఇటీవల హుస్నాబాద్ ఐటిసిని కూడా ప్రారంభించుకున్నామని అభివృద్ధి విషయంలో సహకరిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కు, మంత్రులు కేటీఆర్ కు, హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం కీర్తికిరీటంలో కలికితురాయి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశానని ఈ ప్రాజెక్టును త్వరలో సీఎం కేసీఆర్ చేతిలో మీదుగా ప్రారంభించి గోదావరి జలాలతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు కొండంత భరోసా సిఎం 'కెసిఆర్'

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్, భీర్పూర్, సారంగాపూర్ మండలాలకు చెందిన 236 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 69 లక్షల రూపాయల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, రాష్ట్ర టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సుడా చైర్మెన్,కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గంలో 10 కోట్ల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశామని అన్నారు. ఈరోజు దాదాపు కోటి రూపాయల చెక్కులను పట్టణంలో, రాయికల్ లో ఇస్తున్నాం. సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం. ఉమ్మడి రాష్ట్రం లో సీఎం సహాయనిది నిదులు ఆంధ్రాకే పరిమితం అయ్యాయి. ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని, నిరాధార ఆరోపణలు ప్రజలు నమ్మరు అని అన్నారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో 1 కోటి 80 లక్షలతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశామని అన్నారు. గత నాయకులు ఎందుకు వైద్యం పై ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. రేడియాలజీ ల్యాబ్ సైతం అందుబాటులో ఉందని అన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతం లో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారింది అని, మొత్తంగా 650 పడకలు రానున్నాయి అని అన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు భరోసానిస్తున్నాయి అని అన్నారు. గతంలో వ్యక్తి చనిపోతే స్నానం కోసం విద్యుత్ అధికారికి ఫోన్ చేసి పరిస్థితి ప్రజలకు ఇంకా గుర్తు ఉందని అన్నారు. ముఖ్య మంత్రిగా కెసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని అన్నారు ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఇంచార్జీ మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు, సీనియర్ నాయకులు దావా సురేష్,జెడ్పీటీసీ లు మనోహర్ రెడ్డి, మహేష్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బాల ముకుందం, జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోలుముల రమణ, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్,మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ - వేస్ట్ టు వండర్



కోరుట్ల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా వేస్ట్ టు వండర్ అని పనికిరాని వస్తువుల నుంచి పనికి వచ్చే వస్తువులను తయారుచేసిన గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు తయారు చేసిన వారందరికీ కన్సోలేషన్ బహుమతులు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూపతి పాఠశాల ఉపాధ్యాయులు, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ పాల్గొన్నారు.

# ఇక ర్యాగింగ్ ను సహించేది లేదు

### ర్యాగింగ్ నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేస్తాం

### గాంధీ యాంటీ ర్యాగింగ్ కమిటీ తీర్మానం



సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ర్యాగింగ్ను నిరోధించేందుకు రూపొందించిన చట్టాలను ఇకపై కఠినంగా అమలు చేస్తామని, ర్యాగింగ్ ఘటనలను ఇక ఊపేక్షించేంది లేదని..సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ తీర్మానించింది. గాంధీ మెడికల్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కృష్ణమోహన్ అధ్యక్షతన శనివారం కాలేజీ యాంటీ ర్యాగింగ్ నూతన కమిటీ సభ్యులు మొదటిసారిగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ర్యాగింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. కాలేజీలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సలను సద్వినియోగం చేసుకోవాలని, ర్యాగింగ్ కు గురైనవారు లిఖితపూర్వకంగా తమ ఫిర్యాదులను బాక్స్లో వేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. జూనియర్లు, సీనియర్లు, అనే బేధం లేకుండా సోదరభావంతో మెలగాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) పంపిన సమాచారాన్ని కమిటీ సభ్యులకు వివరించి, వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, పలు విభాగాలకు చెందిన హెచ్ఓడీలు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోనేరుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

చొప్పదండి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): మండలంలోని కోనేరుపల్లిలో మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ.... కులమత , వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అందరూ అన్నదమ్ముల వలె కలిసి మెలిసి అభివృద్ధికి పాటుపడాలని కోరారు, దళితులకు దళిత హక్కు చట్టాలు, అంటరానితనం నిర్మూలన గురించి తెలియజేయాలని, తద్వారా సమాజం ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ సర్పంచ్ కోలాపురి తులసమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ , త్రిపాల్ సింగ్, ఏఎస్ఐ రాజయ్య గారు, గ్రామ వైద్యాధికారి, వార్డు మెంబర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామ కారోబార్, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం, విద్యార్థులచే ప్రతిజ్ఞ



ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని ఎమ్మార్వో, ఎంపిడిఓ, బస్టాండ్ ఆవరణలో సోమవారం అక్టోబర్-2 గాంధీ జయంతి సంధర్బంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.... మహాత్మాగాంధీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో, అది ఒక్క స్వాతంత్ర్య రాజకీయ భారతమే కాకుండా పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారని తెలియజేశారు. మనం శుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ పిఈటీ తిరుపతి, కార్తిక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విచారణలో కూడా సమాచారం ఇవ్వని పంచాయతీ అధికారులు

### జి.పి. నిధుల దుర్వినియోగం పై చర్యలేవి

### జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిపివో, మిషన్ భగీరథ అధికారులను కలిసిన బుగ్గారం వాసులు



బుగ్గారం/జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత శనివారం నిర్వహించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై విచారణలో కూడా జిల్లా పంచాయతీ అధికారులు సమా చారం ఇవ్వలేదని ఆర్టీఐ కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి తెలిపారు. బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగం పై కొనసాగుతున్న పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చుక్క గంగారెడ్డి పలు దరఖాస్తులు చేశారు. అందులో ఒక్క దానిపై అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఈనెల 13 న నోటీసులు జారీ చేసి శనివారం విచారణ జరిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి ప్రజా సమాచార అధికారి గైర్హాజరు కాగా ఫోన్ చేసి పిలిపించారు. అప్పటికీ సమాచారం తీసుకు రాకపోవడంతో పంచాయతీ అధికారులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మందలించారు. వారం లోపు ఆ దరఖాస్తు పై సరైన పూర్తి సమాచారం అందజేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇప్పటికీ అనేక దరఖాస్తులకు, సమాచార కమీషన్ తీర్పులకు కూడా సమాచారం ఇవ్వలేదు అని దరఖాస్తుదారుడు అదనపు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఆ మరుక్షణమే లిఖిత పూర్వకంగా కూడా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారి అనిత పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అలాగే బుగ్గారం జి.పి. లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగంపై చర్యలేవి అని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత లను సంప్రదించారు. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను కలిసి పలు పిర్యాదులు లపై చర్యల గూర్చి చర్చించారు. మరో ఎనిమిది సమాచార హక్కు చట్టం దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేసి పలు రకాల సమాచారం కావాలని కోరారు. బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, కోర్ కమిటీ చైర్మన్ పెద్దనవేని రాగన్న, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోశాధికారి సీకిరి అంజన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్ తదితరులు కూడా కలిసి కట్టుగా జిల్లా ఉన్నతాధికారులను కలిశారు. ఇప్పటికైనా జి.పి. నిధుల దుర్వినియోగం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఒక్క వర్షానికే కూలిన డ్రైనేజీ

### అశ్రద్ధ, నిర్లక్ష్యపు పనులు, నాణ్యతా లోపమే కారణం అంటున్న గ్రామస్తులు

### కరువైన ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ



బుగ్గారం/జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేక నాణ్యతా లోపం, అశ్రద్ధ, నిర్లక్ష్యపు పనుల కారణంగా జగిత్యాల జిల్లా బుగ్గారం లోని డబల్ రోడ్డు కు ఇరుప్రక్కల నిర్మించిన డ్రైనేజీ ఒక్క వర్షానికే కూలిపోయింది. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి, తెల్లారే సరికి డ్రైనేజీ కూలిపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి, నాణ్యతా లోపానికి నిదర్శనం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ తో పాటు డబల్ రోడ్డు, డివైడర్ లు కూడా నాణ్యతా లోపంతో నిర్మించబడ్డాయని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులకు, ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు కూడా పిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఇలాంటి అశ్రద్ధ, నిర్లక్ష్యపు, నాణ్యతా లోపం పనులపై ఉన్నతాధికారులు స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనవసరంగా ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయొద్దని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సర్వాయి పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా మారుస్తా : ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): చారిత్రక సంబంధం ఉన్న సర్వాయి పాపన్న గుట్టలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుని వెళ్లి పర్యాటక కేంద్రంగా మారుస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్లో సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గుట్టల సంరక్షణ కోసం గీతా కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు. అంతకుముందు హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్ లో గల సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పాపన్న విగ్రహానికి గౌడ సంఘ ప్రతినిధులు బహుజనుల ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సైదాపూర్ క్రాస్ రోడ్ నుండి కేసి క్యాంపు లోని ఆర్డీవో కార్యాలయం వరకు బహుజనులతో కలిసి హుజురాబాద్ లో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో రాజుకు మైనింగ్ మాఫియా నుండి సంరక్షించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం మధువని గార్డెన్ లో జరిగిన సభలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గుట్టను సంరక్షించడానికి ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహకారాన్ని అందజేస్తామని, హుస్నాబాద్ శాసనసభ్యులు వి సతీష్ బాబు తాను కలిసి గుట్టలను సంరక్షిస్తామని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి 100 కోట్ల రూపాయలు మంజూరు చేయించడమే కాకుండా పర్యాటక కేంద్రంగా ఆ ప్రాంతాన్ని మార్చడానికి కృషి చేస్తామన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు వ్యాపారం కోసం ఆ గుట్ట ను నష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాన్ని గౌడన్నలు ఈ ప్రాంత వాసులు ప్రతిఘటించాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే సతీష్ బాబు నేను కలిసి పని చేస్తున్నామని పని చేసే వారికి పట్టం కట్టాలని వారిని గుర్తించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం సాధించడమే కాకుండా కెసిఆర్ మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం అని అన్నారు. చారిత్రక ప్రదేశంగా సర్వాయి పాపన్న గుట్టలను చేయడమే కాకుండా ఆయన చరిత్రను రాబోయే తరాలకు తెలుపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మేడబొని బుచ్చయ్య గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వైస్ పర్సన్ కొలిపాక నిర్మల, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కలర్ సత్తయ్య గౌడ్, ముక్కెర రాజు గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్ ,జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, నాయకులు గోపగోని సారయ్య గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి పంజాల రామ్ శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్, శ్రీపతి కుమార్, శ్రీపతి ఎల్లయ్య, సదానందం, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భోజన వంట కార్మికుల వేతనాలు చెల్లించాలి

### బీఎస్పీ ఇంచార్జి నిషాంత్ కార్తికేయ



కోరుట్ల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ చేస్తున్న ధర్నాకు, న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలుపుచూ వారి పెండింగులో ఉన్న వేతనాలను వేంటనే చెల్లించాలని మరియు వారికి ఉద్యోగం భద్రత, ఈఎస్ఐపి ఎఫ్ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి నిషాంత్ కార్తికేయ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రలో పుట్ట మధుకర్



మహాదేవపూర్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద యాత్ర లోభాగంగా 6వ రోజు మహాదేవపూర్ లో కొనసాగు తుంది. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చౌకిధర్ చౌరస్తాలో మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధువు 24 గంటల కరెంటు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసారి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు మహాదేవపూర్ లోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ రోడ్లు వేయడం బస్టాండు డెవలప్ చేయడం డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణం బిఆర్ఎస్ హయాంలోనే అయినాయని చెప్పారు. పుట్ట లింగం ట్రస్టు ద్వారా గతంలో వివాహాలు చేశామని అనేక సేవా కార్యక్రమాలు చేశాము అని అన్నారు. ప్రజలు ఈసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తనపై ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని చెప్పారు. సోషల్ మీడియాకు డబ్బులు ఇచ్చి తనపై తప్పుడు ప్రచారాలు చేపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఉండి గతంలో మినిస్టర్ ఉండి కూడా మంథని నియోజకవర్గ ప్రజలకు యువకులకు చేసిందేంటో ప్రజలకు చెప్పాల న్నారు. ఎమ్మెల్యేగా గెలిచి కూడా ఏ పని చేయకపోగా మా ప్రభుత్వం లేదు అని అందుకే డెవలప్ చేయడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, సర్పంచ్ శ్రీపతి బాపు, సింగిల్ విండో చైర్మన్ చర్ల తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీచైర్ పర్సన్ పెండ్యాల మమత, నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష సమాజాభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిది

### సర్పంచ్ నల్ల శ్యామ్

గొల్లపెల్లి సెప్టెంబర్ 30 (ప్రజామం టలు): నవయుగం ఆధునికతవైపు వడివడిగా అడుగులు వేస్తున్న ప్రస్తుత తరుణంలో సమాజంలో కుల వివక్ష పాటించడం సమాజాభివృద్ధికి గొడ్డలుపెట్టు లాంటిదని సర్పంచ్ నల్ల శ్యామ్ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండల రాపెల్లే గ్రామంలో పౌరహక్కుల వేడుకలను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా మనుషుల మధ్య అంతరాని తనాన్ని పాటించడం, దళితులు ,గిరిజనుల పట్ల వివక్ష చూపటం అమానుషమని, ఇలాంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్ళతో సమాజం నుంచి పారద్రోలాలను సూచించారు. కులవివక్ష పాటించడం వల్ల ఎదురయ్యే దుష్పరిణామాల గూర్చి ఆర్ ఐ రాణి అవగాహన కల్పించారు. కులం పేరుతో దూషించడం,చట్టరీత్యా నేరమని,కుల వివక్ష పాటించడం వల్ల కేసులు నమోదు చేస్తామని హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ వివరించారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో దళితులచే గర్భగుడి ప్రవేశం చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాణి సూపరిండెంట్ రవీందర్ రావు,పిఎస్ మల్లికార్జున్ భోజనపు శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరిన అంగన్ వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె



గొల్లపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు అంగన్ వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో 20 రోజులకు చేరింది. సమ్మెలో భాగంగా అంగన్వాడి ఉద్యోగులు స్థానిక ఎంపీపీ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 20 రోజులుగా న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిరోధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అంగన్ వాడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు .తల్లి పాత్రలో అంగన్ వాడి కేంద్రాలను సక్రమంగా నడుపుతూ పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారంను అందిస్తూ తల్లిసేవ చేస్తుంటే తమ పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బిసి కమీషన్ అడిగిన సమాచారం అందజేయండి

### రాష్ట్ర విభాగాధిపతులకు సూచన

### రాష్ట్ర బీసీ కమిషన్



హైదరాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): వివిధ ప్రభుత్వ శాఖాధిపతులతో సమావేశమైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్, బిసిల స్థితి గతులపై చేస్తున్న అధ్యయనంలో నిర్దిష్ట నివేదిక సమర్పణకు కసరత్తును వేగవంతం చేసిందని, అడిగిన సమాచారం ఇవ్వాలని ఛైర్మన్ డా. వకులాభరణం కృష్ణ మోహన్ రావు అధికారులను కోరారు. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బీసీ లపై నిర్మాణాత్మక సూచనలకై రాష్ట్ర బీసీ కమిషన్ కృషి చేస్తుంది. దశల వారీగా, బీసీల సామాజిక స్థితి గతులపై శాస్త్రీయ పద్ధతులలో రాష్ట్ర బీసీ కమిషన్. అధ్యయనం కొనసాగిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ నిర్దేశిత సూచనలమేరకు బీసీల సామాజిక స్థితి గతులను శాస్త్రీయంగా అధ్యయనం చేపట్టి, సమగ్రమైన సిఫారసులతో నివేదికను సమర్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తన కసరత్తును వేగవంతం చేసింది. గత 4 రోజులుగా వివిధ ప్రభుత్వ విభాగాధిపతులతో సమావేశాలు నిర్వహించింది. కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలలో సభ్యులు సిహెచ్. ఉపేంద్ర, శుభప్రద్ పటేల్ నూలి, కె. కిశోర్ గౌడ్, సభ్య కార్యదర్శి అలోక్ కుమార్ లు పాల్గొన్నారు. కమిషన్ తన కార్యాచరణలో భాగంగా వారితో సుదీర్ఘంగా సమాలోచనలను చేపట్టింది. ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఐ.ఏ.ఎస్. తో పాటు ఆ శాఖకు చెందిన రెసిడెన్షియల్ పాఠశాలల సొసైటీ, వివిధ కార్పొరేషన్, ఫెడరేషన్ విభాగాల అధికారులు ఎం. చంద్ర శేఖర్, మల్లయ్య భట్టు, డి. శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. విమల దేవి, డి.ఆర్. ఉదయ్ కుమార్ లతో కమిషన్ ప్రత్యేకంగా సమావేశం అయ్యింది. బీసీ సంక్షేమ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, తీరుతెన్నులు, లబ్ధిదారుల వివరాలు కులాల వారీగా, నిధుల కేటాయింపు, వాటి పూర్తి వివరాలు, విద్యార్థుల, ఉద్యోగుల వివరాలు, వివిధ అంశాల వారీగా సమీక్షను నిర్వహించింది. అలానే కమిషన్ అధ్యయనంలో ఏ విధంగా సహకరించాల్సి ఉంటుందో ఛైర్మన్ డా. వకుళాభరణం దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 25 నుండి 30 వ తేదీ వరకు కమిషన్ పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ, పౌర సరఫరాల శాఖ, సెర్ప్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, ప్రణాళిక శాఖ, వ్యవసాయ శాఖ, పాఠశాల విద్య, ఇంటర్మీడి యట్ విద్య, ఉన్నత విద్యా మండలి, ఉపాధి మరియు శిక్షణ, మహిళాభ్యుదయ మరియు శిశు సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖల ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా భేటీలు. బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో (స్థానిక సంస్థలలో) వారి ప్రాతినిధ్యం, పొందిన అవకాశాలు, ప్రయోజ నాలపై ఆయా శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని, గణాంకాలను అందజేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ కోరింది. కమిషన్ రూపొందించిన "ప్రత్యేక ఫార్మాట్" లను వారికి అందజేసింది. వాటిలో వివరాలను సేకరించి ఇవ్వాలని కోరింది. తులనా త్మకంగా అధ్యయనం కు వీలుగా అన్ని వివరాలను అందజే యాలని సూచించింది. వివిధ విభాగాలు సమాచారం అందిం చడంలో సమయ పాలన పాటించాలని, వీలైనంత త్వరగా కమి షన్ కు అందజేయాలని ఛైర్మన్ డా. వకుళాభరణం కోరారు.

## పోలియో బాధితుడి కుటుంబానికి సామాజిక మిత్రుల చేయూత

### రామ కిష్టయ్య సంగన భట్ల

ధర్మపురి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): పోలియో సోకడంతో ఒకవైపు శారీరకంగా మరోవైపు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఓ బాయతుడి కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.18 లక్షలు సాయం అందించి తమ దాతృత్వం చాటుకున్న మానవీయ సంఘటన ఇది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పెరికిపాలెం గ్రామానికి చెందిన అలవాల రాజు పుట్టుకతో పోలియో బాధితుడు. డి ఈడీ పూర్తి చేసిన రాజు కొద్ది సంవత్సరాలు ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన గృహంలో ఉంటూ, భార్య ఇద్దరు పిల్లల్ని పోషించేవారు. ఏడాది నుండి రాజుకు నడవడం తీవ్ర ఇబ్బందిగా మారడంతో ప్రైవేట్ ఉద్యోగం మానేయాల్సి వచ్చింది. దాంతో కుటుంబ పోషణ భారం అవడంతో కొంత అప్పులు చేశాడు. రాజు కుటుంబ దీనస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ అక్కడి మిత్రుల ద్వారా తెలుసుకొని స్పందించి రాజు కుటుంబానికి కిరాణం షాప్ ఏర్పాటు కోసం సాయం అందించాలని సెప్టెంబర్ 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి రాజు బ్యాంకు ఖాతాను పొందు పరిచాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు స్పందించి రాజు బ్యాంకు ఖాతాకు రూ. 1.18 లక్షలు సాయమందించారు. వాటితో రాజు తన గ్రామంలో కిరాణం కొట్టును ఏర్పాటు చేసుకున్నాడు.

## మహిళా హెడ్ కానిస్టేబుల్ డ్రైనేజీలో పడి దుర్మరణం



భద్రాచలం సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): కొద్దిసేపట్లో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్లవలసిన మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృత్యు ఒడిలోకి వెళ్ళింది. రామాలయం సమీపంలోఉన్న డ్రైనేజీలో పడి శనివారం మధ్యాహ్నం ప్రాణాలు కోల్పోయింది. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి ప్రాణాలు కోల్పోయింది. కెటిఆర్ పర్యటనకు బందోబస్తుకు వచ్చిన ఆమె రామాలయం వద్ద వాహనాలు పార్కింగ్ చేసే స్థలం వద్ద నుంచి అన్నదాన సత్రం వైపు నడుచుకుంటూ వస్తుండగా డ్రైనేజ్ లో పడిపోయింది. స్థానికుల సమాచారం ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్లోయిస్ గేట్ల వద్ద కానిస్టేబుల్ శ్రీదేవి మృతదేహాన్ని వెలికితీశారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం





భీమదేవరపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): మండలంలోని కొప్పూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. పలు రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ యాజమాన్యానికి డా. బోయినపల్లి ప్రతికు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.సుధాకర్, డా. సన్నిదు, డా. వెంకట అనిల్ కుమార్ రెడ్డి, డా. శివకుమార్, ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ సిబ్బంది కృష్ణ, నిర్వాహకులు డా. జి. కుమారస్వామి, గద్ద కుమారస్వామి, రచ్చ సంపత్, గద్ద తిరుపతి, సంగీత్ కుమార్, అంజిసాయి, సంతోష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆర్యవైశ్య మహాదీక్ష"

## జనగామ నుండి భారీగా తరలిన వైశ్యులు



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం తలపెట్టిన "ఆర్యవైశ్య మహాదీక్ష" కు జనగామ జిల్లా నుండి హైద్రాబాద్ కు ఆర్య వైశ్యులు భారీగా తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు పార్శి కమల్,ప్రధాన కార్యదర్శి జైన రమేష్, కోశాధికారి ఐత బుచ్చిబాబు ఆధ్వర్యంలో జనగామ జిల్లా లోని స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, నర్మెట్ట, తరిగొప్పుల, జఫర్ ఘడ్, రఘునాథ్ పల్లి, బచ్చన్నపెట, చేర్యాల వివిధ మండలాల నుండి సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ అధ్యక్షులు పార్శి కమల్, ప్రధాన కార్యదర్శి జైన రమేశ్, కోశాధికారి ఐత బుచ్చిబాబు, జొన్నల రాజేశ్వర రావు, పజ్జూరి గోపయ్య, పజ్జూరి జయాహరి, మహంకాళి హరి చందర్ గుప్త,మర్యాల అశోక్, గంగిశెట్టి ప్రమోద్, అరుగుల శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, అల్లాడి ప్రభాకర్, అల్లాడి మహేశ్వర్, గాదె కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు నల్ల పెద్ద మైసయ్య అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్ మాట్లా డుతూ.... గత నాలుగు మాసాల క్రితం కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అనంతరం ఇప్పటికీ నష్టరిహారాన్ని ఇవ్వక పోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుందో యిదే నిదర్శనం అన్నారు. ఈ మధ్య కాలంలో అతి త్వరలో రైతులకు నష్టపరిహారం పంపిణీ చేస్తామని అధికారుల ప్రకటన చూశాం కానీ ఇప్పటికీ చేయలేదని, యిప్పటి కైనా నష్టరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. నవంబర్ నెలలో జరిగే బికెఎంయు జాతీయ మహాసభల నిర్వహణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బంటు పాండు, సముద్రాల రాజు, శాడ ఎల్లయ్య, దండుగుల ఐలయ్య, సిద్దులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కు రైతు సంఘం నివాళి



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్ స్వామినాథ్ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళ్లు అర్పిస్తూ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరై భూక్యా చందు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉర్సుల కుమార్ ,కర్రె బీరయ్య, కర్రే రాములు, సానిక బిక్షపతి, గడ్డం కృష్ణ, మద్దూరు మల్లయ్య, కర్రె సిద్ది మల్లయ్య, వేణుగోపాల్ రెడ్డి ,వంగ సోమయ్య, గుండ శీను ,శ్రీశైలం, యాదగిరి, మంగ సోమయ్య, గువ్వ రాజు, కోయల్ కార్ సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఇకెవైసి నిరంతర ప్రక్రియ

### సిఎస్సి జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్ కుమార్



జనగామ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఆరోగ్యశ్రీ ఈ కేవైసీ చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని,రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల విలువ గల ఆరోగ్య సేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తుందని కామన్ సర్వీస్ సెంటర్ జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్ కుమార్ తెలిపారు. ఈమేరకు జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని , ఈ కార్డులు కావలసినవారు మీ దగ్గరలోనే కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్లి మీ యొక్క రేషన్ కార్డు , ఆధార్ కార్డు, నెంబర్ ఫోన్ నెంబర్ వివరాలను అందించి ప్రతి ఒక్కరు తమ ఫోటోను దిగి అక్నాలజీ మెంట్ నెంబర్లను, ఈవిధంగా దిగిన వారికి త్వరలోనే ప్రభుత్వం కార్డులను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే గతంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఫోటోలు దిగిన వారు ప్రస్తుతం దిగవలసిన పనిలేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చిన తరుణంలో తెలంగాణ ప్రభుత్వం పేరున ఆరోగ్యశ్రీ కార్డులను అందించడం జరుగుతుందని, ఆలస్యం చేయకుండా మీదగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్లలో ఈసేవలను పొందగలరని జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ ప్రక్రియకు చివరి తేదీ అంటూ ఏమీ లేదని ప్రత్యేకంగా తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ బృందం పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమాలికి లోబడి ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష




జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల కమీషన్ ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ టీం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికల విధులు ప్రశాంతంగా ఎలాంటి సమస్యలకు తావులేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ప్రవర్తన నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టె విధంగా విధులు చేపట్టరాదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, ఆయా సంబంధిత టీం లు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులపై ప్రతీ ఒక్కరు అవగాహన, ప్రతీ అంశం తెలిసి ఉండాలని అన్నారు. సకాలంలో నివేదికలు సమర్పించాలని సూచించారు. భారతీయ పౌరులెవరైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయవచ్చని, అట్టి సమ్మతమైన ఫిర్యాదును పరిష్కరించవలసి ఉంటుందని తెలిపారు. అనధికారికంగా డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తున్నట్లయితే వాటిని పట్టుకుని నిబంధనల మేరకు చర్యలకు ప్రతిపాదించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమిష్టి కృషితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలని అన్నారు. అంతకుముందు కొరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకూడదని సూచించారు. ఎన్నికల సందర్భంలో అనధికారికంగా రవాణా జరుగుతున్న డబ్బు, ఇతరాత్ర సరుకులు, వస్తువులు వంటి వాటిని సీజ్ చేయడం జరుగుతుందని, అట్టి వాటిని సాక్ష్యాధారాలతో నిరూపించిన పక్షంలో సదరు వాటిని రిలీజింగ్ కమిటి మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పవ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి



జమ్మికుంట సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో 30 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల వద్దకు వెళ్లి అందించిన ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి. కౌశిక్ రెడ్డి ఏ ఇంటికి వెళ్లిన ఆ ఇంటి ఆడపడుచులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ గారు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లక్ష రూపాయల చెక్కును అందిస్తున్నారని వారు అన్నారు. సంక్షేమం అంటేనే కెసిఆర్ అని మరొకసారి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేద్దామని ఆయన అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా మీ బిడ్డగా మీకు అండగా ఉంటాను. నేను చెప్పిందే చేస్తాను. చేసేదే చెబుతాను. ఒక్కసారి ఆశీర్వదించండి. అంటూ మహిళల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, తాసిల్దార్ రజనీర్ రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ లో ఎంఐఎం దిష్టి బొమ్మ దహనం



హుజురాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజా మంటలు): జిల్లా కేంద్రంలో ఎంపీ బండి సంజయ్ ఇంటి ముందు ఎంఐఎం నాయకులు ప్రవర్తించిన తీరుకు నిరసనగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ను ఎంఐఎం నాయకులు చెడగొడుతున్నారని అన్నారు. దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం సరికాదని అన్నారు. అల్లర్లు గొడవలు జరిగే విధంగా ఎంఐఎం నాయకులు ప్రవర్తించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి మసాడి ముత్యంరావు, ఎస్సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు వోడ్నల విజయ్ పల్లెని దేవేందర్రావు, కార్యదర్శులు కొమురవెల్లి సంతోష్, భాస్కర్ యాదవ్, రాపాక రాజు, పుల్లురి శ్రీకాంత్, యువమోర్చ అద్యక్షలు పంజల మనోజ్, ఎస్సి మోర్చ అద్యక్షులు బొరగల సారయ్య, కొలిపాక వెంకటేష్ ,బండి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గొల్లపల్లి సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): విద్యుత్తు లైన్ పనులు జరుగుతున్న దృష్ట్యా గొల్లపల్లి మండల కేంద్రంతోపాటు దాని పరిసర గ్రామాలకు ఆదివారం ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ దివాకర్ రావు పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి సబ్ స్టేషన్ ఫీడర్ పరిది లోని రాఘవపట్నం, గుంజపడుగు గ్రామాలకు వ్యవసాయ గృహ, వాణిజ్య కేంద్రాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఏఈ దివాకర్ కోరారు.

## 'పీడిత ప్రజల గొంతుక, తెలంగాణ బెబ్బులి నల్లా నర్సింహ్మలు"



కడ'వెండి' గిన్నెలో కడిగిన తెల్లని ముత్యమతను/ శ్రమజీవుల బువ్వకుండలో కుతకుత ఉడికిన ఎర్రని మెతుకతను/ దోపిడీ గడీలపై సంఘమయి/ దౌర్జన్యాల మీద గుతుపయి/ పీడితుల్ని ఏకం చేసిన 'నల్ల పులి' అతను..తెలంగాణా ఉద్యమ చరిత్రలో గుర్తింపు నోచుకోలేక చీకటిలో మిగిలిన వీరులెందరో.. సాయుధులై నేల రాలిన తారలెందరో.. పోరు వెనుక దాగిన కన్నీటి గాథలెన్నో.. వారి త్యాగాలను స్పృశించి, గౌరవించాల్సిన బాధ్యత మనందరిది. ఇదే కోవకు చెందిన మరో తార, సాయుధ పోరాటానికి ఊపిరిగా నిలిచిన తెలంగాణ బెబ్బులి, నల్ల పులి నల్లా నర్సింహ్మలు.. ఆయన ఉద్యమ ప్రస్థానంపై విస్తృత చర్చ, పరిశోధన, ప్రచారం అవసరం..'జనగామ' పోరాటాల పురిటి గడ్డ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిస సంకెళ్ల నుండి స్వేచ్ఛ కోసం పోరాడి నేల రాలిన అమరులెందరో ఈ నేల చరిత్రలో శాశ్వత స్థానాన్ని నెలకొల్పుకున్నారు. సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి ఎందరో పోరాటయోధులకు పురుడుపోసిందీ నేల. ఇదే నేలపై కడవెండి గ్రామంలోని ఓ సామాన్య చేనేత కుటుంబం నల్ల లచ్చుమ్మ – లచ్చయ్య దంపతులకు 02 అక్టోబర్ 1926 రోజున ఉదయించిందో కిరణం. తన జీవితాన్ని సమాజానికి అంకితమిచ్చి, చీకటిపాలైన పీడిత బతుకుల్లో వెలుగులు నింపి నల్ల సూరీడయ్యాడతడు..

## 'కడవెండి గ్రామాన నల్లోల నర్సిమ్మ

**పేర్జెప్పి గుంజి కొట్టెరా దొరగాడా /**
**నీకైన మొనగాడురా..!'**

అంటూ.. ప్రజలు కీర్తించే స్థాయికి ఎదిగాడు, వారి మనసుల్లో శాశ్వతంగా ఒదిగాడు, సాయుధ పోరాటంలో సామాన్యుడి చేత ఆయుధమై నిలిచాడు. తన పోరాట పటిమలను చూసి నివ్వెరపోయిన నిజాం పోలీస్ అధికారులు సైతం సెల్యూట్ చేయక తప్పలేదు. నాటి సైనిక గవర్నర్ జనరల్ జయంత్ చౌదరి స్వయంగా నల్లా నర్సింహ్మలుని 'టైగర్ ఆఫ్ తెలంగాణ' అని బిరుదును ప్రకటించాడు. అత్యున్నత పోలీస్ అధికారులు ధనరాజ్ నాయుడు, డాక్టర్ జయసూర్య పత్రికా ముఖంగా 'జనగామ సింహం' అనే బిరుదును ప్రకటించారు. నిజాం విముక్త పోరాటంతో మొదలైన ఆయన ప్రస్థానం సుధీర్ఘంగా తన చివరి శ్వాస 05 నవంబర్ 1993 వరకు సాగింది. వీర తెలంగాణ విమోచన పోరాటంలో తన అనుభవాలను, నాటి పరిస్థితులను 1989లో 'తెలంగాణ సాయుధ పోరాటం – నా అనుభవాలు' అనే పేరుతో విశాలాంధ్ర సౌజన్యంతో పుస్తకాన్ని ప్రచురించాడు. ఒకవైపు నిజాం ప్రభువు రజాకార్ అనే ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజల్ని అత్యంత కిరాతకంగా హింసిస్తుండటం, అనేక అరాచకాలు, మహిళలపై అకృత్యాలకు పాల్పడుతుండటంతో యావత్ సంస్థానంలో ఉవ్వెత్తున నిరసన జ్వాలలు చెలరేగాయి. ఎదురు తిరిగిన వారిని, ప్రశ్నించిన వారిని జైలుపాలు చేయడం, ఉరిశిక్షలు విధించటం సాధారణంగా మారింది. ఎందరో వీరుల బలిదానాలు కళ్లారా చూసిన ప్రజలు తిరగబడి ఆయుధాలు చేపట్టారు. ఈ పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటంగా ప్రపంచ వ్యాప్త గుర్తింపునొందింది. సాయుధ పోరాటం పురుడు పోసుకున్న తొలినాళ్ళలోనే సాయుధ పోరాట దళ నేతగా పేరొందాడు నల్లా నర్సింహ్మలు. తానే స్వయంగా ఎంతోమందికి ఆయుధాల వినియోగాన్ని నేర్పించి దళాలుగా రూపొందించి తిరుగుబాటు చర్యలకు ఆజ్యం పోశాడు, దళ నాయకుడయ్యాడు. నిజాం ప్రభుత్వ అండదండలతో దేశ్ ముఖ్ , సర్దేశ్ ముఖ్, దేశాయి, జమీందార్ వంటివారు ప్రజలపై 'వెట్టి' అనే చాకిరీ విధానాన్ని ప్రవేశపెట్టి, ఉత్పత్తి శ్రామిక వర్గాలను దోచుకునేవారు. నిజాంకు రాచరికంగా వచ్చిన పదివేల చదరపు మైళ్ల విస్తీర్ణం గల 'సర్ఫ్– ఏ– ఖాస్' అని పిలువబడే భూముల నుండి ఆదాయాన్ని సంపాదించడానికి నిజాం భూస్వాములకు అధికారాలను అందజేసాడు. వివిధ రకాల పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చేందుకు వారు శ్రమదోపిడీ, వస్తుదోపిడీలతో చెలరేగడమే కాకుండా పైశాచిక ఆనందాల కోసం ప్రజల్ని విపరీతంగా హింసిస్తూ దోపిడీలు, అణచివేత, హత్యాకాండలకు పాల్పడేవారు. జనగామ ప్రాంతంలోని అరవై గ్రామాలలోని భూములను విసునూరు దేశ్ ముఖ్ రేపాక వెంకట రామచంద్రారెడ్డి ఆధీనంలోకి తీసుకున్నాడు. ప్రజల నుండి బలవంతంగా భూములను కాజేయడం, సిస్తులతో ఆస్తులు దోచుకోవడం వంటి వాటితో వందల ఎకరాల భూములను పోగుచేసుకున్నాడు. అతని తల్లి జానమ్మ, ఈవిడ ఉండేది కడవెండి గ్రామంలో, ప్రజలంతా ఆవిడ ముందు తలవంచి 'దొరసాని' అని పిలుస్తూ 'బాంచన్' అంటూ దండం పెట్టేవారు, తల ఎత్తి చూసిన వాడి తల అక్కడే తెగి పడేది.

రజాకార్ మూకలు మహిళలపై అకృత్యాలకు పాల్పడేవారు. తెలంగాణా ప్రజల అస్థిత్వానికి గురుతులు, విశ్వాసాలకు ప్రతీకలైన భోనము, బతుకమ్మ ఎత్తాలన్నా, బయట అడుగు పెట్టాలన్నా భయపడే పరిస్థితులు దాపురించాయి. భోనం ఎత్తుకున్న మహిళల వక్షోజాలను రజాకార్ మూఖలు చేతితో పట్టుకొని సుంకం విధించారు. బతుకమ్మ ఆడటానికి వచ్చిన మహిళల జాకిట్లు విప్పించి, అర్థ నగ్నంగా వీధుల్లో బతుకమ్మ ఆడించారు. దేవాలయాలని దర్శించుకోవాలన్నా సుంకం కట్టాల్సిందే.. ఉత్సవాలు, వేడుకలు, వివాహాలు జరుపుకోవాలన్నా సుంకం కట్టాల్సిందే.. చివరకు హిందూ వ్యతిరేక విధానాలతో పాలకుర్తి వైపుగా పూజకు వెళ్ళి వస్తున్న కొడకండ్ల బ్రాహ్మణులను కిరాతకంగా చెట్లకు కట్టేసి చంపారు. దొరపై న్యాయపోరాటం చేసి గెలిచిన షేక్ బందగీ ని జనగామ పరిసరాల్లో గొడ్డల్లతో దాడి చేసి చంపారు. ఆంధ్రమహాసభలో పాల్గొన్న దొడ్డి కొమురయ్యని తుపాకులతో కాల్చి చంపారు. ఇలా గ్రామాలపై పడి ప్రజలను అణచివేసేందుకు అనేక రకాలుగా యత్నించారు, ప్రజలు పలుగు పార చేత పట్టి ఊర్లలోకి ప్రవేశించిన మూకలను తరిమికొట్టేవారు, ప్రజల ప్రతీ రక్తపు బొట్టు స్వేచ్ఛ కోసం రగిలిన క్షణాలవి.

నల్లా నర్సింహ్మలు తన పుస్తకంలో ఒక సంఘటనను వివరించిన తీరు నాటి పరిస్థితులకు అద్దం పడుతుంది.. 'ఒకనాడు దొర రామచంద్రం ఓ గ్రామంలోని బజారుకు వెళ్తున్న సందర్భంలో పొరపాటున ఒక రైతు తన ఇంటిముందు అరుగుపై కూర్చున్నాడు. దొర వచ్చిన విషయాన్ని రైతు గమనించలేదు, ఇంకేముంది ఆ గ్రామంలోని ఇండ్లముందరి అరుగులన్ని మూలమట్టం కూలగొట్టించాడు' అంటూ.. నాటి ప్రజల నిస్సహాయ, దౌర్భాగ్య పరిస్థితులను తెలియజేశారు. నల్లా నర్సింహ్మలు చారిత్రాత్మక తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించడమే కాదు, తానే ప్రత్యక్షంగా సాయుధ దళాలను నిర్మాణం చేసేవాడు. విప్లవ గేయాలతో ప్రజల్లో చైతన్యాన్ని, స్వాతంత్ర్య కాంక్షని నూరిపోసేవాడు. సామాన్య పౌరులను పోరాట యోధులుగా తీర్చిదిద్ది నైజాం ప్రభుత్వ దురాగతాలను, భూస్వాముల అరాచకాలను ప్రతిఘటిస్తూ వీరోచితంగా దాడులు చేసేవారు. ఎన్నో సార్లు ఎంతో మంది పోలీసుల చేతికి చిక్కి చిత్రహింసలకు గురయ్యేవారు. పలువురు హత్యాకాండకు ఆహుతయ్యారు, పలువురు ఆత్మబలిదానాలు చేస్కునేవారు, పలువురు ఉరిశిక్షకు ప్రాణాలు వదిలేవారు. ఇలా అమరులైన వారి సంఖ్య వేలల్లో, లక్షల్లోనే ఉంటుంది.

నాడు పోరాటాల్లో అరెస్ట్ అయిన వారిపట్ల పోలీస్ లు వ్యవరించిన తీరును నర్సింహ్మలు తన పుస్తకంలో తెలుపుతూ.. 'భూస్వాములకు, పోలీసులకు వ్యతిరేకంగా అలజడి చేస్తారా.? అంటూ బోర్లా పండపెట్టి ఒక జవాన్ నడుం మీద కూర్చుని, అరికాళ్లు పైకి లేపి పట్టుకున్నాడు. మరొక జవాన్ కర్రతో అరికాళ్లపై వంద దెబ్బలైనా కొట్టుంటారు. రక్తం ఎర్రగా కమిలిపోయింది, రెండు రోజులు కదలకుండా పడిపోయాను. పోలీసులు మాకు మూత్రం తాగించారు, వారి వృషణాలు నోట్లో జొప్పించడం వంటి కిరాతకాలకు పాల్పడ్డారు అంటూ.. రాసిన వాక్యాలు చూస్తే, పోరాట యోధుల పట్ల నాటి పాలకులు, అధికారులు, పోలీస్ బలగాలు ఎంతటి దుర్మార్గంగా వ్యవహరించేవారో అర్థం చేస్కోవచ్చు.

1944లో నర్సింహులు '11వ ఆంధ్రమహాసభ' లో చేరి, సేవలందించి, విస్తృతంగా ప్రజలను చైతన్యం చేసే ప్రచారాల్లో పాల్గొని అనతి కాలంలోనే ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. నాటికి జనగామ పరిసర ప్రాంతాలలో విస్నూరు దొరపై ఉవ్వెత్తున చెలరేగుతున్న ఉద్యమ జ్వాలకు నల్లా నర్సింహ్మలు ఆజ్యం పోస్తూ.. జనగామాలోనే ఆంధ్రమహాసభ సమావేశాలను ఏర్పాటు చేశారు. దీనిని రాంచంద్రారెడ్డి తీవ్రంగా పరిగణించి అరెస్టుల వేట కొనసాగించాడు. నల్లా నర్సింహ్మలు వీరి చేతికి చిక్కకుండా తల దాచుకుంటూ తిరగవలసిన పరిస్థితి ఎదుర్కోక తప్పలేదు. పలువురు సానుభూతిపరులు, సహాయకులు, బంధువుల ఇండ్లల్లో రహస్యంగా సంచరిస్తూ ఉండేవాడు. దొడ్డి కొమురయ్య వీరమరణం తరువాత కొద్ది రోజుల్లోనే నర్సింహ్మలు పోలీసులకు దొరికిపోయినప్పటికీ కొద్ది రోజుల్లోనే ఎంతో చాకచక్యంగా జైలు నుండి తప్పించుకున్నాడు. అంతటితో ఆగిపోకుండా విస్తృతంగా గెరిల్లా పోరాటాల్లో, ప్రజా ఉద్యమాల్లో, కమ్యూనిస్ట్ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నాడు.

నిజాం పై సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో – సైనిక చర్య తరువాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. ఆ తరువాత అరణ్యాలను దాటి జనజీవన స్రవంతిలోకి వచ్చిన నర్సింహ్మలును సైనికాధికారులు పట్టుకున్నారు.

మూడు ప్రధాన కేసుల్లో నిందితుడిగా, రజాకార్ ఇన్ఫార్మర్లను హతమార్చిన కేసులో నర్సింహ్మలుకి ఉరిశిక్ష పడింది. ఆ తరువాత కొంత కాలంలోనే ప్రభుత్వం పలువురిని అరెస్ట్ చేసి ఉరిశిక్ష విధించింది, అయితే అందులో ఇద్దరు యువకులు కూడా ఉన్నారు. నాటికి ఇంకా నర్సింహ్మలుకి ఉరిశిక్ష అమలు కాలేదు, టైమ్ మాగజైన్ 'బాలుడికి ఉరిశిక్ష' అనే శీర్షికతో వార్త ప్రచురించడం, భారీ ఎత్తున నిరసన సెగలు తగలడం, యువత భారీ ర్యాలీలు చేపట్టడం వంటి పర్యవసానాలు మరియు లండన్ నుండి డి.ఎన్.ప్రింట్ బృందం రాష్ట్రపతి బాబూ జగజ్జీవన్ రావ్ ని సంప్రదించగా, ఆయన స్పందించి ఉరిశిక్షని యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. ఏడేళ్ల సాధారణ శిక్ష అనంతరం విడుదల అయ్యాడు.

తెలంగాణా సాయుధ పోరాటంలో ఎంతో కీలక పాత్ర పోశించి, తన జీవితనాన్ని త్యాగం చేసి, ఎన్నో పోరాటాలు చేసిన నల్లా నర్సింహ్మలకు తగిన గౌరవం, గుర్తింపు దక్కలేదు. కమ్యూనిస్ట్ నాయకులు నర్సింహ్మలు పోరాటాన్ని ఎర్ర జెండాకు వెనుక దాచడమే ఇందుకు కారణంగా భావించాలి. ఆయన పోరాటం జెండా కోసం కాదు, నిజాం రక్కసి పాలన నుండి స్వేచ్ఛా, దొరల దురాగతాల నుండి విముక్తి తన ఎజెండా.. నేటికైన ప్రభుత్వం, సమాజం, మేధావులు నల్లా నర్సింహ్మలు పోరాట ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు కృషి చేయాలని కాంక్షిస్తూ..

**(జననం 02-10 -1926, మరణం 05 -11 - 1993)**

**వ్యాసకర్త: డా. ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ, సెల్: 7416252587,సామాజిక కవి, రచయిత, జాతీయ సాహిత్య పురస్కార గ్రహీత, జనగామ, తెలంగాణ**



జగిత్యాల పట్టంలోని 46వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుమల్ల సూర్యప్రకాష్ ఇటివల గుండెపోటుతో మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ– సంధ్య వారి తనయుడు ఎల్. కార్తికేయ. వారి వెంట వనమాల నిరంజన్, పులి మల్లేశం తదితరులున్నారు.




'ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక' గొల్లపల్లి రిపోర్టర్ అందరి ఆత్మీయుడు "అంకం భూమయ్య కు జన్మదిన శుభాకాంక్షలు" ... తెలిపిన ఎడిటర్ సిహెచ్.వి. ప్రభాకర్ రావు, మరియు పాత్రికేయ మిత్రులు, గొల్లపెల్లి మండల పాత్రికేయ బృందం మరియు మిత్రులు

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కుట్రతో ? కొత్త ఇల్లు ఇవ్వకుండా జాప్యం...!?



నర్మెట్ట సెప్టెంబరు 30 (ప్రజామంటలు): మండలంలోని, హనమంతపూర్ గ్రామమం, దొడ్లగడ్డ తండాలో ఉన్న పాత ఇంటిని కూల్చివేసి స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కొత్త ఇల్లు ఇవ్వకుండా జాప్యం చేయడంతో రెండేళ్ల కింద బానోతు బిచ్చ చనిపోయాడు. కొత్త ఇల్లు ఇవ్వము అని అనడంతో పాత ఇల్లు కూడా లేక ఆ బాధతో శనివారం రోజున బిచ్చ భార్య బానోతు మంగమ్మ గుండె పోటుతో చనిపోవడం జరిగింది. ఇప్పటికైనా ఆ కుటుంబాన్ని ఆదుకొని ఇల్లు మంజూరు చేసి వాళ్లకు సాయం చేయగలరని పరామర్శించిన గ్రామ మాజీ సర్పంచ్ కొర్ర లక్ష్మి, జడ్పిటిసి మాలోత్ శ్రీను బానోతు మల్లేష్.

## బైక్ దొంగ అరెస్టు, రిమాండ్



తరిగొప్పుల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): మండలంలోని బొత్తలపర్రె శివారు బొడ్రాయితండాకు చెందిన ముడికె చందర్ సెప్టెంబరు 27వ తేదిన (బుధవారం) రాత్రి తన ఇంటి ముందు ద్విచక్రవాహనం పార్కుచేసి పడుకోగా ఉదయం లేచి చూసే సరికి కనిపించలేదని శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. కాగా శనివారం మండలంలోని మరియాపురం చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన గొల్లెన సురేష్ దొంగిలించిన ద్విచక్ర వాహనం పట్టుబడినట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై డి నరేష్ యాదవ్ తెలిపారు.

## నేడు జగిత్యాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): తేదీ 01.10.2023 ఆదివారం ఉదయం 09.30 ఏ ఎం నుండీ సాయింత్రం 1:00 పి ఎం గంటల వరకు 33/11 కె.వి విద్యానగర్ సబ్ స్టేషన్ 11 కె.వి తహసిల్ ఫీడర్ పరిది లోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల,మిషన్ కాంపౌండ్, అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, పాత బస్టాండ్, పోచమ్మవాడ, బ్రాహ్మణవాడ మరియు తహసిల్ చౌరస్తా ప్రాంతాల పిఎంఐ మరియు లైన్ మెయింటెనెన్స్ దృష్ట్యా సరఫరా నిలిపివేయబడునని వినియోగదారులు సహకరించగలరని వి. సంతోష్ కుమార్ ఏఈ టౌన్ – 2 జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్టోబర్ 2న టీయూడబ్ల్యూజే ఆందోళన

**దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి**

**మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలి**

**అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను**

**పునరుద్ధరించాలని డిమాండ్**

జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 న, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలోని జర్నలిస్టులు విజయవంతం చేయాలని టి యూ డబ్ల్యూజె (ఐ జె యూ) జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు చీటీ శ్రీనివాస్ రావు, మోరపల్లి ప్రదీప్ కుమార్ లు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాల కేంద్రంతో పాటు, డివిజన్, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హక్కుల సాధనకై చేయనున్నా ఈ కార్యక్రమం విజయవంతం కు ఐక్యత ప్రధానమని, ఆకాంక్షలు నెరవేర్చుకునేందుకు ఐక్యంగా ముందుకు రావాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాస్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోరపల్లి ప్రదీప్ కుమార్ కోరారు. పాత్రికేయ సోదరులు అక్టోబర్ 2 న జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని ఓ ప్రకటనలో కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): జిల్లాలో ప్రారంభించనున్న పలు ప్రారంభోత్సవాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, ప్రారంభోత్సవాలకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. వచ్చే నెల 3న జిల్లాలో రాష్ట్ర ఐ.టి. మునిసిపల్ శాఖమంత్రి కల్వకుంట్ల రామారావు జిల్లా లోని జగిత్యాల, ధర్మపురి లలో ప్రారంభించుకోనున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం జగిత్యాల లోని హేలీ ప్యాడ్, జిల్లా పోలీసు కార్యాలయం, నూకపల్లి లోని 2బిహెచ్‌కె. లు, సమీకృత వెజ్ నాన్ వెజ్ పనులను ఎస్పీ, అదనపు కలెక్టర్లుతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, ఇంచార్జి అధికారు లు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత,దివాకర,ఆర్డీఓ నరసింహ మూర్తి, సంభందిత ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## బౌద్ధ నగర్ లో మెడికల్ క్యాంప్



సికింద్రాబాద్ సెప్టెంబర్ 30 (ప్రజామంటలు): సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం మహమ్మద్ గూడా అర్బన్ ప్రైమర్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు జ్వరాలు, దగ్గు, జలుబు వ్యాపిస్తున్న నేపథ్యంలో మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజిబెత్ రాణి తెలిపారు. మొత్తం 98 మంది వివిధ అనారోగ్య సమస్యలతో హెల్త్ క్యాంపు ను సందర్శించగా వీరిలో డెంగీ జ్వర అనుమానితులు 12 మంది, మలేరియా జ్వర పీడితులు ఏడుగురు నుంచి శాంపిల్స్ సేకరించి నిర్ధారణ కోసం తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపించినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎలిజబెత్ రాణి తెలిపారు. హెల్త్ క్యాంప్ ను స్థానిక కార్పొరేటర్ కంది శైలజ సందర్శించారు. హెల్త్ క్యాంపులో హెల్త్ అసిస్టెంట్ శంకర్, యు పి హెచ్ సి సిబ్బంది, సూపర్ వైజర్ రత్నకుమారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com